RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 21 పేజీలు: 08 శనివారం 05 జూలై 2025



## ఎల్ఐసీ కొత్త పాలసీలు..



ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వరంగానికి చెందిన ప్రముఖ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా నవ జీవన్ శ్రీ, నవ జీవన్ శ్రీ – సింగిల్ ప్రీమియం పేరుతో రెండు కొత్త సేవింగ్ పాలసీలను ప్రారంభించిందిఇవి నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, లైఫ్ కవరేజ్ కలిగిన వ్యక్తిగత సేవింగ్ ప్లాన్లు. బీమా రక్షణతో పాటు పెట్టుబడికి భద్రత, వడ్డీ రాబడి కోరుకునేవారికి ఇవి అనువుగా ఉంటాయి. ఈ పాలసీలు 2025 జూలై 4 నుంచి 2026 మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని ఎల్ఐసీ తెలిపింది.

# మీలాంటోళ్లను చూసి భయపడం

ప్రజా గొంతుక డెస్క్ ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కొందరు ఎమ్మెల్యేలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "నలుగురైదుగురు గ్రూపులు కడితే భయపడతాం అనుకుంటున్నారా?. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను నేనూ రాహుల్ అసలు పట్టించుకోం. వాళ్ల సంగతి పార్టీ క్రమశిక్షణా కమిటీ తేలుస్తుంది. అందుకే పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడొద్దు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఒకే తాటిపై నిలవాలి" అని సున్నితంగా హెచ్చరించారు.మరో సీనియర్ నేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా తరచూ వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న నేతలకు చురకలంటించారు. "కాంగ్రెస్‌లో కొంత మంది నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మన ప్రతీ మూమెంట్ ప్రజలు గమనిస్తారు. అందుకే ఆచితూచి వ్యవహరించాలి. మీ వ్యవహార శైలితో పార్టీకి కొత్త నష్టం చేస్తే ఊరుకోం. పార్టీ ఉంటేనే మీరుంటారు. సొంత ఎజెండాతో పనిచేసే వారిపై వేటు తప్పదు. పార్టీ, ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలి. జిల్లాల వారీగా ఆశావహుల లిస్టును పీసీసీ సిద్ధం చేయాలి అని సూచించారు.

## కాంగ్రెస్లో 'స్థానిక' జోష్..



ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ శుక్రవారం నిర్వహించిన 'గ్రామాధ్యక్షులతో ఖర్గే ముఖాముఖి' సభ ఆ పార్టీలో జోష్ నింపింది.త్వరలో నిర్వహించాలనుకుంటున్న పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించారు.బలహీనతను అధిగమించాలంటూ ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మీదే' అంటూ 'లోకల్ ఫైట్'కు సైరన్ మోగించారు. దీన్నిబట్టి త్వరలోనే స్థానిక సంస్థలు రాబోతున్నాయనీ, ఆ క్రమంలోనే సీఎం రేవంత్ వ్యూహాత్మకంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సభను నిర్వహించారనే ప్రచారం జరుగుతోంది.

## అసమ్మతి నేతలను హెచ్చరించిన బీజేపీ చీఫ్

ప్రజా గొంతుక డెస్క్ బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ బీజేపీ ఒక దృఢమైన సిద్ధాంతంతో నడిచే పార్టీ. ఇందులో ప్రతి కార్యకర్త క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందే' అని ఆయన స్పష్టం చేశారు.పార్టీలో క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని, నిబంధనలు పాటించకుంటే ఎంతటి నాయకుడిపై అయినా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన గట్టిగా హెచ్చరించారు. పార్టీ నుంచి ఎవరు వెళ్లిపోయినా నష్టపోయేది ఏమీ లేదని ఆయన తేల్చిచెప్పారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ లో సిద్ధాంతం, క్రమశిక్షణ ముఖ్యం. పార్టీ కంటే ఏ ఒక్క నాయకుడూ గొప్ప కాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి' అని స్పష్టం చేశారు.



## వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

ప్రజా గొంతుక డెస్క్ వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రూ. 10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ. 100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.



## ఒక్క బీసీకైనా ప్రధాని పదవిచ్చారా



ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ సభ పేరును "సామాజిక అన్యాయ సమర భేరీ"గా మార్చుకోండి అని సూచించారు.ఏం ఉద్ధరించారని సభ పెడుతున్నారు? అని అడిగారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీకైనా ప్రధాని పదవిచ్చారా?.. అర్ధశతాబ్ద కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీని సీఎం చేశారా?.. దళిత, బడుగు, బలహీన వర్గాలకు మేలు కలిగేలా 6 గ్యారంటీలను కూడా అమలు చేయలేకపోయారే? అంటూ మండిపడ్డారు. జనాభాలో సగమున్న బీసీలకు కేబినెట్ లో ఎన్ని మంత్రి పదవులిచ్చారు? అని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ కు మంత్రి పదవిస్తే బీసీల గొంతు వినిపిస్తున్నారు.. మరిందరూ బీసీలకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదు అని క్వశ్చన్ చేశారు. ఏ ముఖం పెట్టుకుని సమర భేరీ నిర్వహిస్తున్నారు? అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫిష్ వెంకట్ కి ప్రభాస్ 50 లక్షల సాయం..

ప్రజా గొంతుక డెస్క్ వెంకట్ కూతురు స్రవంతి మాట్లాడుతూ హీరో ప్రభాస్ టీమ్ నుంచి కాల్ వచ్చినట్లు తెలిపింది. ఆయన అసిస్టెంట్ కాల్ చేసి 'కిడ్నీ ఇచ్చే డోనర్ (దాత) ఉంటే ఏర్పాట్లు చేసుకోండి.ఆపరేషన్‌కు కావాల్సిన డబ్బు ఏర్పాటు చేస్తాం' అని హామీ ఇచ్చారని మీడియాతో ఆమె తెలిపింది. తన తండ్రి రక్తం గ్రూపుతో మ్యాచ్ అయ్యే దాతలు ఎవరైనా ఉన్నారేమోనని ఎదురుచూస్తున్నట్లు ఆమె ఇలా చెప్పారు. 'నా రక్తం గ్రూప్ మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయిందికానీ, ఆయనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దీంతో డాక్టర్స్ వద్దన్నారు. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని పలు డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం' అని ఆమె పేర్కొంది



## ఒక్కటి తగ్గినా క్షమాపణ చెబుతా

ప్రజా గొంతుక డెస్క్ మోడీ, కేసీఆర్, కేటీఆర్ దీనిపై చర్చ పెట్టాలని, ఒక్క ఉద్యోగం తక్కువ ఇచ్చినట్టు నిరూపించినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని ఛాలెంజ్ విసిరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025

## స్వామి వివేకానంద వర్ధంతి

సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు.




వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 04 జులై 2025. చెన్నారావుపేట మండల కేంద్రంలోని జంక్షన్ లో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి , నివాళి అర్పించిన బీఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జి బాల్నే వెంకన్న. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద గారి జీవితం యువతకు ఎంతో ఆదర్శప్రాయమని, స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి ,జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండి రఫీ మాజీ సర్పంచ్ లు కుండేమల్లయ్య, బానోతు గణేష్ విజయ రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డి , మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సలాఖపూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు :



మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిది //( ఏలూరి, బాలకృష్ణ ) జులై : 4సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం సలాఖపూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా,వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యుడు బియ్య రమేష్ మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య చిన్న వయస్సులోనే నిజాం రాజులకు మరియు దొరల పెత్తనం కు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచిత పోరాటం చేసి వీర మరణం పొందాడని, ఆయన స్ఫూర్తిని యువత నరనరాన నింపుకోవాలని, ఎక్కడ అన్యాయం జరిగినా గొంతెత్తి ప్రశ్నించాలని, ప్రజా సమస్యలపై ప్రజాగొంతుక వినిపించాలనీ, సామాజిక న్యాయం కొరకు ఉద్యమించాలని, అంతేకాకుండా వచ్చే జయంతి లోపు మన గ్రామం లో దొడ్డి కొమురయ్య గారి విగ్రహావిష్కరణ కోసం అందరం భాగస్వాములై కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బియ్య ఐలయ్య, బియ్య బాలయ్య,దయ్యాల బాల్ లింగం,తుప్పతి మల్లయ్య, బియ్య బాబు, చేవళ్ళ శంకర్ ,బియ్య అశోక్, చెట్కూరి రాజు , బియ్య రాజు, బియ్య నాగరాజు, బియ్య శ్రీకాంత్, చెవిటి స్వామి, చెట్కూరి నరేష్, తుప్పతి శ్రీకాంత్, తుప్పతి మనోజ్ , గోరుకంటి కుమార్, గొరుకంటి రాజు , గోరుకంటి అజయ్ దిడ్డిగ లోకేష్ మరియు కురుమ యువత ,కురుమ పెద్దలు, గ్రామ పెద్దలు , తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు అమరవాయి గ్రామ విద్యార్థిని ఎంపిక

ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై4(మల్దకల్)జోగులాంబ గద్వాల జిల్లాలో ఫుట్ బాల్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మొట్టమొదటి సబ్ జూనియర్ బాలికల టీం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి గ్రామము మల్దకల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని తేజస్విని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ తెలియజేశారు.ఎంపికైన తేజస్వినికి , వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ కు అభినందనలు మరియు ఫుట్ బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బండల వెంకట్రాములు మరియు సెక్రటరీ విజయ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నెలలో 8 నుండి 10 వరకు రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని ఆనంద్ కుమార్ తెలియజేశారు. ఎంపికపట్ల ఉపాద్యాయులు, గ్రామస్తులు మరియు అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## ఉద్యమకారులు ఇంకా ఎంతమంది నేలకొరగాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

వలిగొండ జులై 4 ప్రజా గొంతుక ప్రతినిధితెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి జైలు జీవితాలను గడిపి కోర్టుల కేసులపాలై నష్టపోయిన ఉద్యమకారులు ఇంకా ఎంతమంది నేలకుఓరగాలి అని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి చితికిపోయారని వారు కూడా ఉంటారో ఉడుతారో తెలియని పరిస్థితిని ఉందని ఆయన అన్నారుఏదో ఒకచోట ప్రతిరోజు ఉద్యమకారులు చనిపోతూనే ఉన్నారని ఇంకా ఎప్పుడు ఉద్యమకారుల గురించి పట్టించుకుంటారో తెలియడంలేదని ఆయన అన్నారు. నకరేకల్లు. నియోజకవర్గం నోముల గ్రామానికి చెందిన మాదాసు నాగరాజు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసులపాలై నల్లగొండ జిల్లా జైలులో 26 రోజులు జైలు జీవితం గడిపి ఆర్థికంగా నష్టపోయి చితికిపోయి నిన్నగాక మొన్న చనిపోయారని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజా పాలనలో పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే జీవో జారీ చేయాలని ఉద్యమకారులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు

## కేంద్రంలో 50% రిజర్వేషన్ల సీలింగు ఎత్తివేయాలి అని మంచిర్యాల్ జిల్లాలో లక్ష సంతకాల సేకరణ




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా జులై 4 శుక్రవారం సీసీసి కార్నర్ లో కేంద్ర ప్రభుత్వం 50% సీలింగ్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కేంద్రానికి పంపుతామని మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభల్లో మా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యం గతంలో దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కావచ్చు ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి కావచ్చు సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్లు మించరాదని చెప్పిందని దాన్ని బూచిగా సాకుగా చూపిస్తున్నాయి మూడు రోజుల్లో రాజ్యాంగ సవరణ చేసి ప్రభుత్వం 10% అగ్రకులాలకు రిజర్వేషన్లు కల్పించిన బిజెపి ప్రభుత్వం గత 40 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్న బీసీల కొరకు ఒక్కసారి రాజ్యాంగ సవరణ చేయడంలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది ప్రజాస్వామ్యం సుస్థిరంగా ఉండాలంటే ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం బీసీల న్యాయమైన డిమాండ్ బీసీల ఉద్యమ ఆకాంక్ష 50% సీలింగ్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని కోరుతున్నాం లేనిపక్షంలో రానున్న రోజుల్లో బీసీలను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య శాఖపూరీ భీమ్సేన్ వేముల అశోక్ చంద్రగిరి చంద్రమౌళి అంకం సతీష్ గోలివాడ వంశీ రాజకుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంకు సిగ్గు చేటు.

ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ఇచ్చిన హామీలపైన ప్రశ్నిస్తూనే ఉంటాం




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ జులై 4 శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు మేరకు చలో సెక్రెటరీ ముట్టడి కార్యక్రమం వెళ్లకుండా అక్రమంగా ముందుస్తూ అరెస్ట్ చేసి రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ కు బి ఆర్ ఎస్వి నాయకులు రామిడి లక్ష్మీకాంత్ లను తరలించారుఈ సందర్భంగా బి ఆర్ ఎస్వి నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పేరుతో 2500 మహిళలకు మోసం కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తామని మోసం మహిళా విద్యార్థులకు స్కూటీ లు ఇస్తాను మోసం నిరుద్యోగ భృతి లేదు మీ ప్రజాపాలనంత మోసం దగా కుట్ర నయవంచన ప్రతిదానికి ముందుస్తూ అరెస్ట్ లు చేయడం ప్రభుత్వం మానుకోవాలి.ఇది ప్రజాస్వామ్యం కాదు, రాజ్యాంగం కల్పించిన హక్కులను, స్వేచ్ఛను హరించడమే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇవాళ రాష్ట్రంలో ప్రజాస్వామ్యంను కూని చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.ఇవ్వాళ రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదు.జాబ్ క్యాలెండర్ లేదు.రెండు లక్షల ఉద్యోగాలు లేవు.గురుకులాల పరివేక్షణ లేదు.రాష్ట్రములో ప్రభుత్వ బడులను గాలికి వదిలేసింది.రాష్ట్రములో ప్రైవేట్ స్కూల్స్ అక్రమంగా పీజుల,పాఠ్యపుస్తకాల,దుస్తుల,టై,బెల్ట్ ల పేర్లతో దోపిడీ చేస్తావుంటే వాటిని రేవంత్ రెడ్డి సర్కార్ నిరోదించే పరిస్థితి లేదు.తక్షణమే ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా విద్యారంగానికి 15% బడ్జెట్ ను కేటాయించాలి అని డిమాండ్ చేశారు.




## ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను మెరుగుపరచాలి.పి.డి.ఎస్.యు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో డీఈవో ఎం.వెంకటేశ్వర చారి కి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహించిందని తెలిపారు ముఖ్యంగా పాఠశాలలలో తాగునీటి సమస్య మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని మరుగుదొడ్లు శుభ్రపరచడానికి కార్మికులు లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు తెలిపారు శాశ్వత త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు లేక విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఎదగలేక పోతున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణం జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి అరుణ్. జె.చంటి. బి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు కంది విత్తనాలు పంపిణీ

## మండల వ్యవసాయ అధికారి బిబూరెల రామకృష్ణ

మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిది // ( ఏలూరి, బాలకృష్ణ ) జులై::04జాతీయ ఆహార భద్రతా మిషన్ (%చీఖీంవీ%)2025 పథకం లో భాగంగా మండలానికి కేటాయించిన 4 క్వింటాల కంది పంట విత్తనాలు 4 కిలోల సంచులను మండల వ్యవసాయ అధికారి బూరెల రామకృష్ణ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కొరకు ప్రభుత్వం ఈ పథకం ద్వారా రైతులకు చేయూతగా %ూ=+ 176% కందిరకం 100 శాతం రాయితీపై అందించటం జరిగిందని అన్నారు. కంది పంట సాగు విషయంలో మెలకువలను పలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రాజు, కల్పన , అనూష మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ సభకు భారీ సంఖ్యలో బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాజ్యంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ,పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యతిధిగా విచ్చేస్తున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై 3వేల మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

# పీర్ల ఊరేగింపు నిర్వహించిన ముస్లిం సోదరులు.



మెదక్ జిల్లా.శివంపేట మండలం, మొహరం పండుగ పురస్కరించుకుని మండల కేంద్రమైన శివంపేట గూడూరు గ్రామాలలో శుక్రవారం ఉదయం పీర్లను ఘనంగా ఊరేగించారు. కులమతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు పీర్లకు ఊదు, బెల్లం, కుడుకలతో దట్టి సమర్పించారు. ఏడవ రోజు భాగంగా మొహరం ఈనెల జులై 6న ఆదివారం రోజున పండుగ రోజు పీర్ల ఊరేగింపు నిర్వహించి స్థానిక చెరువుల్లో నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు షేక్ అబ్దుల్ అజీజ్, సల్మాన్, హమీద్, నిజాం యూసుఫ్, ఖాదర్, ముస్లిం యువకులు, హిందువులు పాల్గొన్నారు.

## భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుడిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క ఆదేశం తో మధిర నుండి బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మండల నాయకులు హైదరాబాదులో ఎల్బీ స్టేడియం వేదికగా జరగనున్న కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనం కు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర మండలం పట్టణం నుండి బస్సుల లో బయలుదేరగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరూంశెట్టి కిషోర్ కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు నిడమానూరు వంశీకృష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటీ రామారావు ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ రమణ నాయక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉద్దండయ్య కరివేద రాంబాబు షేక్ జహంగీర్ మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు మధిర డివిజనల్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్లడం జరిగింది.



# రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను కలిసిన ముదిరాజ్ నేతలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగుమ్మల స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా మంత్రి ఛాంబర్ లో కలిశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ మహాసభ సభ్యులు గుమ్మడి మధుసూదన్ రాజు, పెంటయ్య,రమేష్, నరేందర్,నరసింహ వెంకటేష్,చెన్నయ్య ముదిరాజ్ శివ నరసింహ సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మృతిడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మద్దూరు మండలం // ప్రజాగొంతుక ప్రతినిది // ( ఏలూరి, బాలకృష్ణ ) జులై::04మద్దూరు మండలం రేబర్తి గ్రామంలోమాల చంద్రయ్య గారు గత కొన్ని రోజుల క్రితంఅనారోగ్య కారణం చేత మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శివయ్య గడ్,మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని,వారికి మూడు వేల రూపాయలను ఆర్థిక సహాయంగ అందించడం జరిగింది.మరియు అదేవిధంగా రామ్ లక్ష్మణ్ అను వ్యక్తి ఆ యొక్క మృతుడి కుటుంబాన్ని పరామర్శించి,వారికి రెండు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు,కుటుంబానికి ఎప్పుడైనా సరే ఆపదలో అండగా మేము ఉన్నామని ధైర్యాన్ని ఇచ్చారు,ఈ కార్యక్రమంలోమద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి రాజు, బండి శ్రీకాంత్ గౌడ్, సిరిమల్లె శేఖర్,పాకాల ప్రవీణ్, సిరిమల్లె నరేష్, సిరిమల్లె రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# 9న జరుగు దేశ వ్యాప్తసార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సార్వత్రిక సమ్మె జరుగుతుంది ఈ సందర్భంగా నేలకొండపల్లిలో టి యు సి ఐ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ కార్మిక వర్గం సమరసిల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానాల్లో నాలుగు లేబర్ కోళ్లను ముందుకు తీసుకువచ్చింది బిజెపి మోడీ ప్రభుత్వం పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయి మెంట్ చట్టం చేసింది. రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రకు ముక్కు తెచ్చింది ఈ లేబర్ కోళ్లు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటన శక్తిని బలహీన పరుస్తుంది. దశాబ్దాల పాట కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నది ప్రజల ఆస్తులను కార్పొరేటర్లకు దోచిపెడుతూ మతోన్మాల చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్చిన్నం చేసే చర్యలకు పాల్పడుతుంది ఈ విధానాన్ని తిప్పుకొట్టడం కోసం జులై 9న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో కార్మిక వర్గం సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్, బహు నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెదపాక వెంకన్న, పసుపులేటి సైదులు, హాస్పటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హిరాలాల్, సుజాత, వీరకుమారి,ఆనంద్, వెంకటలక్ష్మి, రంగమ్మ, సాయి రఘు,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించమంటే.. అక్రమ అరెస్టుల...!

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుడివైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలనినిరుద్యోగ యువత హక్కుల సాధనకై చలో సచివాలయం ముట్టడినీ పిలుపునిస్తే పోలీసులచే అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు అన్నారు. శాంతియుతంగా జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాజకీయ జోక్యం లేకుండా రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో సచివాలయ కార్యాలయాన్ని ముట్టడిని పిలుపునిస్తే పోలీసులచే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఎన్ని అక్రమ అరెస్టులు నిర్బంధాలు పెట్టిన చలో సచివాలయం ముట్టడికి విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతలతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అరెస్ట్ అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ ముందుంటుంది.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 04: మెదక్ జిల్లా. శివంపేట మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ ను ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా 317 బాధితులను వారి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు పంపించాలి. పిఆర్సి, డిఏ బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రామారావు, మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా బాధ్యులు మెట్టు శేఖర్, మల్లేశం, అభిలాష్, మరియు సభ్యులు వెంకటరెడ్డి, శ్రీనివాస్, రాములు ఇతరులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయికి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని తేజస్విని ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 4 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మొట్టమొదటి సబ్ జూనియర్ బాలిక టీం నందు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అమరవాయి గ్రామం మల్దకల్ మండల కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని తేజస్విని నేడు జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ అభినందిస్తూ..సన్మానిస్తూ ఇంకా ముందు ముందు భవిష్యత్తులో ఉన్నంత స్థాయిలకు రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎల్బి స్టేడియంలో జరిగే సభకు బయలుదేరిన పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు




ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సభకి పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి నియోజక వర్గంలోని అని మండలాల నుండి హైదరాబాద్ ఎల్బీ స్టేడియం సమావేశం కు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల,జిల్లా స్థాయి నాయకులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025

# భూభారతి, రేషన్ కార్డులు,ఎల్ ఆర్ ఎస్ పెండిగులను త్వరితగతిన పూర్తి చేయాలి






ప్రజా గొంతుక మేడ్చల్ – మల్కాజిగిరి భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ పెండింగులను త్వరితగతిన పరిష్కరించాలని అవసరమైన చోట మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ అంశాల పై నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టరు మను చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ.... జిల్లాలో మండలాల, మున్సిపాలిటిల వారిగా భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ఆర్ఎస్ పెండింగ్ కు గల కారణాలను తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలకు సంబంధించిన కోర్టు కేసులను, లిటిగేషన్ లో ఉన్న ప్రభుత్వ భూముల ఫిజికల్ పొజిషన్ పరిశీలించి తన దృష్టికి తీసుకురావాలని కలెక్టరు సూచించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను తిరస్కరించేందుకు గల కారణాలను తెలుపుతూ నివేదికలు పంపాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడాలని తహాసీల్దార్లను కలెక్టరు ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కువగా పెండింగ్ ఉన్నరేషన్ కార్డుల గురించి కలెక్టర్ ఆరా తీసారు. త్వరితగతిన రేషన్ కార్డులు పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేయాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహిస్తూ ఎల్ ఆర్ ఎస్ కట్టిన వారికి ప్రొసిడింగ్స్ అందించాలని, అవసరమైన వాటికి క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మకంగా ఉన్న దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తనకు అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కూడా చాలా వరకు పెండింగ్ లో ఉన్నవని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తహాసీల్దార్లను, మున్సిపల్ ఆఫీసర్లను ఆదేశించారు. మండలాల, మున్సిపాలిటిల వారిగా తహాసీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు సమస్యలను పరిష్కరించేందుకు తగు సలహాలను సూచనలను కలెక్టరు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహాసీల్దార్లు,మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్) పరిగి నియోజక వర్గ,పరిగి పట్టణం పాలసీతలీకరణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) పూడూరు మండల అధ్యక్షులు దేవనోనిగూడెం వెంకటన్న,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ లు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం నిరంతరం నిజాం మరియు దొరలు,భూస్వాములతో పోరాటం చేసి దున్నేవాడిదే భూమి అంటూ నినాదంతో ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన మహాయోధుడు యువతకు ఆదర్శప్రాయుడు అతని ఆశయ సాధనకై యువత ముందుకు నడవాలని పిలుపునివ్వడం జరిగింది. నిజాం రాజు మరియు దేశముక్ విసునూరు రామచంద్రారెడ్డి దొర గుండాల తుపాకీ తూటాలకు నేలరాలిన అరుణతార, భయం ఎందుకు తెలంగాణ విప్లవంలో చెరగని ముద్ర వేసుకున్న విప్లవోద్యమకారుడు కాబట్టి వారి ఆశయ సాధన కోసం అందరూ ఐక్యమత్యంగా పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య ,రఘురాం, అంబేద్కర్ సంఘం నాయకులు సాలేటి వెంకట్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది జులై4)బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దొడ్డి కొమురయ్య బహుజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని, బీసీల సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఆయన పోరాటం నిర్దేశకంగా నిలిచిందన్నారు. ఆవిర్భావం నుండి ఆత్మత్యాగం వరకు ప్రతి ఘట్టం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు... కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి జూలై 4)మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సిద్దిపేట పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

జి.ఎం.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి డిమాండ్,

ప్రజాగొంతుక ప్రతినిది // (ఏలూరి బాలకృష్ణ ) జులై::04తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం(జి.ఎం.పి.ఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసినారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,తెలంగాణ సంస్థానంలో నాడు భూమి కోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నే వాడికి భూమి కావాలని రజకార్ల ఆగడాలకు సాగిన పోరాటంలో దొడ్డి కొమురయ్య అగ్ర భాగాన నిలబడి దొరల తుపాకీ గుండ్లకు నేలకొరిగాడని, తెలంగాణ సాయుధ పోరాటంలో అమరత్వం పొందాడని, తెలంగాణ సాయుధ పోరాటం అగ్ని అగ్నికిల ఎగసి పడిందని అన్నారు, అలాగే దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో రాష్ట్రంలో అనేక ఉద్యమాలు జయప్రదమైనయని, తెలంగాణ మలిదశ కూడా ఆయన స్ఫూర్తితో పోరాటాన్ని రగిలించిందని అన్నారు, పోరాట యోధుని విగ్రహం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు, ఇప్పటికైనా పాలకులు స్పందించి సిద్దిపేట పట్టణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు,

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిండ్ల రేవంత్, సర్పంచుల ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత,మామిండ్ల రాము,మల్లేశం, ఆవుల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.




# బాల్యవివాహాల నిరోధక చట్టం అవగాహన సదస్సు

జూన్ 4 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన బాల్య వివాహాలు నిరోధక చట్టం అవగాహన విషయాల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి దేశ్ పాండే మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా అమ్మాయికి 21 ఏళ్లు నిండకుండా అబ్బాయికి పెళ్లి చేయడం అంటే బాల్య వివాహం అన్నట్టే లెక్క బాల్యవివాహాల వల్ల ఆ జంటలకు శారీరకంగా మానసికంగా ఎన్నో సమస్యలు వస్తాయి సమాజ అభివృద్ధికి బాల్య వివాహాలను గూర్చి సమాజంలో తగు అవగాహన కలిగించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు తదనంతరం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విభాగం అత్యంత ప్రతిభావంతంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఓపెన్ స్కూల్లో చేరుటకు పదవ తరగతి ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేయుటకు అలానే అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఆల్ ఇన్ సొసైటీ అనే కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేర్చే ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా అనిల్, జెవియర్ లు విషయ నిపుణులుగా విద్యా కార్యాశాలను నిర్వహించారు....



# చిన్నారికి ఆశీర్వచనాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుచింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన వంకాయలపాటి అప్పారావు మనవడి అన్న ప్రసన్న సందర్భంగా పలువురు చిన్నారికి ఆశీర్వచనాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్యటిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సిరి వేరు సైదులు నెల్లూరు రమేష్ తోటకూరి హరీష్ చిట్టూరి నరేష్ అడపా రాంనర్సయ్య,నన్నకనాగేశ్వరరావుజితదితరులు పాల్గొన్నారు .

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కార్మికుల పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే ఖాతాల్లో జమ చేయాలి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 04: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సీఐటీయూ శివంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే వారి యొక్క అకౌంట్ లో వేయాలని శుక్రవారం శివంపేట ఎంపీడీఓ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులు గత మూడు నెలల నుండి పెండింగ్ వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు అమలుచేయలేదు గ్రామపంచాయతీ కార్మికుల ఖాతాల్లో ప్రభుత్వం ఒకటవ తేదీ వారి అకౌంట్ లో వేతనాలు వేస్తామని కార్మికులకు అనేకసార్లు ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది కానీ వారి ఖాతాల్లో ఇప్పటివరకు నయా పైసా కూడా ఇవ్వలేదు ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులచే అనేక పనులు మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చిన తర్వాత గ్రామాలలో అనేక పనులు చేయిస్తూ ఉంటుంది తప్ప వారి ఖాతాలో డబ్బులు జమ చేసే దాంట్లో విఫలమైందని ఆయన అన్నారు. కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాల తక్షణమే వారి ఖాతాల్లో జమ చేస్తామని ఎంపీడీఓ ,ఎంపీఓ గార్లు హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వీరి యొక్క న్యాయమైన డిమాండ్లు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలి.జీవో నెంబర్ 51 సవరించి జివో ను అమలు చేయాలి వీరి యొక్క డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి శంకర్, బిక్షపతి ,స్వామి, చంద్రయ్య, శ్రీకాంత్, ఆగమయ్య, నర్సింలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్య మంత్రి రోశయ్యకు ఘన నివాళి

ప్రజా గొంతుక (హత్నూర జులై 4) మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా హత్నూర తహసీల్దార్ కార్యాలయం లో సిబ్బందితో కలిసి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తహసీల్దార్ పర్వీన్ షేక్, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా గవర్నర్ గా పని చేశారని ఆయన చేసినసేవ లు చిరస్మరణీయ మని ఆమె కొనియాడారు కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్,ఆర్ ఐ హరిబాబు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక (నర్సాపూర్ జులై 04)నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దిన్ ,మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.బి ఆర్ ఎస్ నాయకులు దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి,వాకిటి శశి ధర్ రెడ్డి పట్టణ బిఆర్ ఎస్ నాయకులతో కలసి నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ శ్రేణులు,మండల పార్టీ నాయకులు ,యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# జోగన్ పల్లి లో ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు...

గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యవసర వస్తువులు, రెయిన్ కోట్ ల పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల కోరుట్ల మండలం కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడీ నర్సింగరావు గారి పుట్టిన రోజు సందర్భంగా జోగన్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామపంచాయతీ లో పనిచేసే పారిశు ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులతో పాటు రేయిన్ కోట్ పంపిణీ చేశారు..ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బిట్కు సహదేవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం గౌతమ్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ఇంద్రాల అశోక్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..



# మాజీ సర్పంచ్ పాడే మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

– మాజీ సర్పంచ్ తోట స్రవంతి అకాల మరణం బాధాకరం

జూన్ 4 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి అంత్యక్రియల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని స్వయంగా పాడే మోసారు ప్రతి నిత్యం గ్రామానికి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండే తోట స్రవంతి అకాల మరణం తీరని లోటని అన్నారు గ్రామ సర్పంచ్ గా పెద్దపెండ్యాల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించరు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేశారు మృతురాలి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు......

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు అరెస్ట్




ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్) పరిగి నియోజకవర్గ, మే నెలలో కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహడ్, గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేశారు ఈ సందర్భంగా పరిగి డిఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించరు, ఈ సందర్భంగా పరిగి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ, పుట్టపాహడ్ గ్రామానికి చెందిన హరివర్ధన్ యాక్సిడెంట్ లో చనిపోయాడు, అతనికి శ్రద్ధాంజలి కోసం వారి కుటుంబ సభ్యులు ఒక బ్యానర్ ని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేశారు ఇట్టి బ్యానర్ పెట్టి చాలా రోజులు అయిన ఇంకా తీయలేదు అని అందువలన పుట్ట పహాడ్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆ బ్యానర్ ని తీసి పక్కన మడతపెట్టి వెళ్లిపోయాడు తమ్ముడు బ్యానర్ తీసివేసినందుకు కోపం పెంచుకున్న హరివర్ధన్ అన్న సంగ్రనోని బ్రహ్మం తండ్రి అంజయ్య అనే వ్యక్తి బంటు మహేష్ తండ్రి లాటే గోవింద్ కమ్మరి సూర్యప్రకాష్ సత్యనారాయన్ తండ్రి బాలరాజ్ సంద్రాసు తల్లి పోచమ్మ అనే తన స్నేహితులతో కలిసి 21/6/2025 నాడు అర్ధరాత్రి సమయంలో ఎవరు లేని సమయం చూసుకొని అంబేద్కర్ విగ్రహాన్ని బ్రహ్మమన్న వ్యక్తి రాయితో పగలగొట్టాడు మిగతా ముగ్గురు ఎవరైనా వస్తే చెప్పడానికి సహాయం చేసి అందరూ కలిసి ఈ నేరానికి పాల్పడ్డారు, ఈ కేసును కుల్కచర్ల ఎస్సై రమేష్ పిసి ఆంజనేయులు పిసి రమేష్ హెచ్ జి అంజయ్య ఈ కేసుపై ప్రత్యేక దృష్టి సారించి చురుగ్గా ఇన్వెస్టిగేషన్ చేసి దుండగులను పట్టుకున్నారు, వారికి సెక్షన్ 329, 298, 299,324 సెక్షన్ 3 సెక్షన్ 3 వి ఏ ఆఫ్ ఎస్టి ఎస్సి 2015 సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది, అనంతరం పరిగి డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ, అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంపార్టెంట్ విగ్రహాల దగ్గర జంక్షన్ల దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి లేదంటే ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని తొందరగా ఇలాంటి పరిస్థితుల్లో అనుకూలంగా ఉండి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్స్ కాకుండా ఉంటుందని తెలియజేశారు, అనంతరం ఈ కేసును త్వరగా చేదించిన కుల్కచర్ల ఎస్సై రమేష్ పిసి ఆంజనేయులు పిసి రమేష్ హెచ్ జి ఆంజిలయ్య ను అభినందించడం జరిగింది.



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని ఏసుకొని గుట్ట లో గల ప్రభుత్వ పాథమిక పాఠశాలలోనీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి , పాఠశాలలో చదివినటువంటి విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సింగరావు నిండు నూరేళ్ళు ఆరోగ్యం, ఆనందం, ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని,వారు చేసే సేవా పయనం మరింత ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతూ, అత్యున్నత హోదా పొందాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ, మండల యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్షయ్ , ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025

# జోగన్ పల్లి లోఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యవసర వస్తువులు, రెయిన్ కోట్ ల పంపిణీ
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జవ్వాడీ నర్సింగరావు గారి పుట్టిన రోజు సందర్భంగా జోగన్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామపంచాయతీ లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులతో పాటు రేయిన్ కోట్ పంపిణీ చేశారు..ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బిట్కు సహదేవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం గౌతమ్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ఇంద్రాల అశోక్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు....

# దొడ్డికొమరయ్యస్ఫూర్తితోప్రజాసమస్యలపైఉద్యమించాలి:

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం గట్టుపల్ మండలం కేంద్రంలో దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బందులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలోదొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభ ఉద్దేశించి వారు మాట్లాడుతూ,నాటి వీరతెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ కోసం ఐక్యంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, మన రాష్ట్రమునకు రావల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాల అమలుకు రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర మంత్రులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు, విధులను, నిధులను కుదిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ స్వల్పకాలిక రుణాల కింద రెండు లక్షలు మాఫీ కానీ వారికి కొత్త వ్యవసాయ రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం బ్యాంకర్లను ఆదేశించాలని అన్నారు. కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న నగదును కూడా ఖరీఫ్ సీజన్ నుండే అమలు చేయాలన్నారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అర్జీలు పెట్టుకున్న రైతుల భూ సమస్యల పరిష్కారానికి కాలపరిమితి నిర్ణయించి పర్యవేక్షణ చేయాలన్నారు. జూల్కై 4 దొడ్డి కొమరయ్య అమరుడ్కైన రోజును రైతురక్షణ దినంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందులో ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం వెంకటేష్ గౌడ్, వెంకటేష్, రాజు, ఖమ్మం రాములు, బుచ్చిరెడ్డి, జంగయ్య, రాములు, శంకరయ్య, బుచ్చయ్య, యాదిరెడ్డి, చంద్రయ్య, సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఈడి సుశితను కలిసిన దళిత జర్నలిస్టుల ఫోరం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 04 ( ప్రజా గొంతుక) :




నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లాషెడ్యూల్ కులాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుశితనీ దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాసేపోగు జాన్, పివైఎల్ అధ్యక్షులు బీరెల్లి దానయ్య బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జోగులాంబ గద్వాల జిల్లా షెడ్యూల్ కులాల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. అదేవిధంగా జిల్లాలో ఎస్సీ బిసి మరియు మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఈడి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. త్వరగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి యువ వికాసం నిధులు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మనపురం రాముడు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ కలెక్టర్గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా...

57 ఉపకులాల ఆధ్వర్యంలో సన్మానం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 4 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ కి గ్రేడ్ వన్ డిప్యూటీ కలెక్టర్ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఈరోజు ఎస్సీ 57 ఉప కులాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్కకార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్సీ 57 ఉపకులాల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుహోలియా దాసరిరామ చంద్రుడు,57 ఉపకులాల గద్వాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తరు ఉరుకుంద, హోలియా దాసరి సంఘం సీనియర్ నాయకుడు చిన్న కృష్ణ, బైండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పరుశరాముడు, బేడ బుడగ జంగం యూత్ లీడర్ బాల రంగడు, మాల దాసరి సంఘం గద్వాల జిల్లా ఉప అధ్యక్షుడు అంజనేయులు, శ్రీనివాసులు, ఓం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో భాగంగా విస్తృతంగా వాహనాలు తనిఖీలు.

-రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 4 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ మరియు వారి సిబ్బంది జోగులాంబ గద్వాల జిల్లానేరాల నియంత్రణలో భాగంగా గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో పాటు నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలు ను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీను సిబ్బంది ఉన్నారు.

# ఎంబీసీ నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై ఉచిత శిక్షణ, దరఖాస్తులకు ఆహ్వానం

జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నాజిమ్ అలీ అప్సర్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-




తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, రెజ్యూమ్ బిల్డింగ్, కమ్యూనికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్, మెంటల్ వెల్ బీయింగ్ ట్రైనింగ్పై శిక్షణా తరగతులు హైదరాబాద్ లో ఉచిత ఇస్తామని ఆయన వెల్లడించారు. ఈ శిక్షణా తరగతులు నాలుగు రోజులు ఉంటుందని, అలాగే శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్, భోజన వసతి సదుపాయము కల్పిస్తామని తెలిపారు. శిక్షణకు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి 21 నుంచి 30 ఏండ్ల లోపు ఉండాలని అన్నారు. ఎంబీసీ కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని చెప్పారు. ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి ఏడాదికి రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షలకు మించరాదని తెలిపారు. అభ్యర్థులు జులై 3వ తేదీ నుంచి జులై 12 వరకు ఎంబీసీ %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలను నాగర్ కర్నూల్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జులై 14వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని ఆయన వెల్లడించారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులు మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాద్ లో ఉచితంగా అందించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.




# అంగన్వాడి లో.స్టేషనరీ పలకలు పంపిణీ చేసిన లావణ్య జగన్

పెద్దపులి నాగారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో.. బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో.. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ పలకలు స్టేషనరీ పంపిణీ చేశారు అనంతరం చిన్నారులతో.. ఆప్యాయంగా మాట్లాడుతూ తల్లిదండ్రులను అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్. నాగమణి తో పాటు అండాలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టిదే విజయం

మల్కాపురం నరసింహా మాజీ ఎంపీటీసీ
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ మల్కాపురం నరసింహా మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజారిటితో గెలిపించుకుందాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తు ప్రజల ఆధరన ను,అభిమానాన్ని,ప్రజలలో కాంగ్రెస్ పార్టీమీద మంచి అభిప్రాయం ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలుచేసి తీరుతుందని అన్నారు.అందులో కొన్ని ఇప్పటికే అమలు అవుతున్నాయని,మిగతావి కుడా అమలుచేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల పక్షాన ,ప్రజల సంక్షేమం, అభివృద్ధి అన్నింటి మీద దృష్టి పెట్టిందని అన్నారు.రాభొవు స్తానిక సంస్తల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటితో గెలిపించుకుందాం అని చౌటుప్పల్ మండల ప్రజందరిని కోరారు.కాంగ్రెస్ పార్టీ చేతల ప్రభుత్వమని చెప్పింది చేసి తీరుతుందని మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అడిషనల్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన...

బేడ బుడగ జంగాల టౌన్ యూత్ అధ్యక్షుడు,విభూతి బాల రంగడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 4( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ సార్ కి గ్రేడ్ వన్ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా బేడ బుడగ జంగాల టౌన్ యూత్ అధ్యక్షుడు విభూతి బాల రంగడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాటల ప్రభుత్వం మీది పనిచేసి చూపించే ప్రభుత్వం మాది

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మీది కేవలం మాటల ప్రభుత్వం మాది చేతల ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తెచ్చిన జీవోలతో బొక్క బోర్లా పడ్డ నాయకత్వం మీది నర్సంపేట చరిత్రలో ఇక శాశ్వత మాజీ శాసనసభ్యునిగా మిగిలిపోనున్న పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గంలో దొంతి మాధవ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలును చూసి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిగ్గు తెచ్చుకోవాలి నెక్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీవోలు తెచ్చుకొని పబ్బం గడిపిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధి సంవత్సరం నర లోనే నర్సంపేట శాసనసభ్యులు చేస్తున్న అభివృద్ధిని చూసి సంక్షేమ పథకాల అమలు రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు బోనస్ రైతు భరోసా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లాంటి ఎన్నో కార్యక్రమాలను చూసి ఓర్వలేని గుణం ఎందుకు అని ప్రశ్నించారు ప్రజలు మాకిచ్చిన కాలంలో ఇంకా మూడు సంవత్సరాలు మిగిలి ఉంది తప్పకుండా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం గత 40 సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నర్సంపేట అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు దొంతి మాధవ రెడ్డి ని చూసి సిగ్గు తెచ్చుకోవాలి అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ విజయాలు సాధించి టిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తామన్నారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, నెక్కొండ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, బత్తుల సుబ్బారెడ్డి, ఈదునూరి ప్రభాకర్ , నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, బాదవతి సూర్య, బానోతు చిన్న, తదితరులు పాల్గొన్నారు

# యువతలో స్ఫూర్తి నింపే స్వామివివేకానంద బోధనలునిరంతరంఆదర్శనీయం

బీవీపీ సంస్కార్ కన్వినర్ చినుకని యువరాజు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యువతలో స్ఫూర్తి నింపే స్వామివివేకానంద బోధనలు నిరంతరం ఆదర్శనీయమని భారత్ వికాస్ పరిషత్ కొమురంభీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని చినుకని యువరాజు పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్ కొమరం భీం బ్రాంచ్ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వేదికపై భారత ఆధ్యాత్మిక గొప్పదనం చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా పురపాలక పరిధిలోని తంగడపల్లిలో గల స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ..స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మికవేత్త, యువతకు మార్గదర్శకుడని అన్నారు. స్వామి వివేకానంద జీవితం ఆత్మబలంతో కూడిన సందేశాలు ప్రతి యువకుల్ని మార్గదర్శనం చేస్తాయని తెలిపారు. ప్రపంచ వేదిక వి భారత ఆధ్యాత్మిక గొప్పదాన్ని చాటిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికత గొప్పతనాన్ని, యువతలో స్ఫూర్తి నింపే ఆయన బోధనలు ఎప్పటికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్,కార్యదర్శి నేదనూరి గణేష్,రాచమల్ల వెంకన్న, బొల్లమోని శ్రీశైలం,గట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.




# మల్లికార్జున ఖర్గేకీ నడికూడా శివ ఆధ్వర్యంలో..ఘన స్వాగతం

రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా.. మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన కార్యకర్తలు ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుండి మహేశ్వరం కె ఎల్ ఆర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు నడికుడా శివ ఆధ్వర్యంలో.. కార్యకర్తలు నాయకులు అభిమానులు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నికి మల్లికార్జున కరిగే వచ్చిన సందర్భంగా ప్రతి గ్రామాలలో నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నడుకుడా శివ ఆధ్వర్యంలో.. తరలి వెళ్లడం జరిగింది

# వెల్టూరు బీసీ బాలికల గురుకుల పాఠశాలలో డిఇఓఆకస్మిక తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఉప్పునుంతల మండలంలోని వెల్టూరు గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలపై శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) ఏ. రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, ఉపాధ్యాయుల హాజరు, భోజన సదుపాయాలు మొదలైన అంశాలను ఆయన సమీక్షించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి ఎలాంటి సమస్యలున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు.తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించిన డిఇఓ, ఆంగ్లం మరియు గణితం వంటి సబ్జెక్టులపై సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, ప్రతి రోజు మెనూ ప్రకారం శుభ్రతతో కూడిన మంచి భోజనం అందించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించేలా చూడాలని, సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.



# గ్రామ కమిటీ అధ్యక్షుల క్రియాశీలకకార్యకర్తల సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు క్రియాశీలక కార్యకర్తల సమ్మేళనానికి ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే విచ్చేయుచున్న సందర్భంగా మునుగోడు నియోజకవర్గ చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ లోను ఉన్నటువంటి పెద్ద ఎత్తున గ్రామ కమిటీ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,కార్యకర్తలు బయల్దేరారు,గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ముఖ్య కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి శుక్రవారం రోజు సాయంత్రం 3గంటలకు హైద్రాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహగౌడ్,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు మధిర నియోజకవర్గ మాజీ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గడ్డం భద్రయ్య పుట్టినరోజు సందర్భంగా వారి సతీమణి కుమారులు కోడళ్ళు మనవళ్లు మనవరాలు సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన భద్రయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం భద్రయ్య గడ్డం రమేష్ కే జనార్ధన్ రావు గూడురు నాగిరెడ్డి పాల్గొన్నారు.

మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.



# సంక్షేమ పాఠశాలలను ..కళాశాలలను తనికి చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజా గొంతుక (నర్సాపూర్ జులై 04)

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సంక్షేమ పాఠశాలలు,కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థి,విద్యార్థిని లకు అందుతున్న బోదనావిధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ముందుగా విద్యార్థినుల, ఉపాద్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అదేవిధంగా మెనూ, స్టోర్ రూం నీ పరిశీలించి స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు సంక్షేమ హాస్టల్,కళాశాలలో వసతులు మెరుగు పరచి కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందించడమే ప్రభుత్వం యొక్క దృఢ సంకల్పం అన్నారు.అందులో భాగంగా నే సంక్షేమ పాఠశాలలు కళాశాలలు సందర్శించడం జరిగిందని అన్నారు.అనంతరం మెనూ కూరగాయలు,పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ప్రాథమిక స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుక బడిన బాలికలకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాద్యాయులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025

# పెండింగ్ లో ఉన్న7200కోట్లఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి..

పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు. ప్రజా గొంతుక న్యూస్, (జులై 04)సూర్యాపేట:




ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 72 గంటల బంద్ పిలుపులో భాగంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో 60 ఫీట్ రోడ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ధర్నా నిర్వహించి ఏవో సుదర్శన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు అండదండగా ఉంటామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల గురించి చూసి చూడనట్లు వివరించడం మూలంగా విద్యార్థులు యువకులు కలిసి బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. నేడు అదే విధానాలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థి యువకులు కలిసి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. విద్యార్థులకు రావాల్సినటువంటి 7200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా అందాల పోటీలకు 200 కోట్లు ఖర్చు పెట్టడానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని వారు ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమ ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు మండడి శ్రీధర్, సంతోష్, వినయ్,పవన్,నవీన్, మహేష్ ప్రవీణ్, రవి,రాజు శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లుగీతకార్మిక సంఘం మండల మహాసభలను జయప్రదం చేయాలి:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ఈనెల 20న చండూరులో జరిగేజరిగే మునుగోడు నియోజకవర్గ మండల మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో తెలంగాణ కల్లు గీతకార్మిక సంఘం మండల మహాసభలకరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మొట్టమొదటిగా ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం అని, గీత కార్మికుల సమస్యల పట్ల నిరంతరం పోరాడేది కల్లుగీత కార్మిక సంఘం అని ఆయన అన్నారు. కల్లులో అనేక పోషక విలువలు ఉన్నాయని, క్యాన్సర్ లాంటి రోగాలు రాకుండా నివారించవచ్చు అనిఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా చాలామంది గీత కార్మికులకు సేఫ్టీమొకులు ఇవ్వలేదని ఆయన అన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి శరత్తులు లేకుండా 50 సంవత్సరాలు ఉండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 5000 ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి గీత కార్మికులకు, యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. కల్లుగీత ఫెడరేషన్ ఏర్పాటు చేసి 5000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని, పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియాను వెంటనే ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నాటి సుధాకర్, పెదగాని నరసింహ, వెంకటేష్ గౌడ్, వెంకటేష్, రాజు, ఖమ్మం రాములు, బుచ్చిరెడ్డి, జంగయ్య, రాములు, శంకరయ్య, బుచ్చయ్య, యాదిరెడ్డి, చంద్రయ్య, సత్తయ్య, కొంక,కృష్ణయ్య, దాసరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో భూ పోరాటాలను కొనసాగిద్దాం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా రైతులను కూలీలను పేదలను ఏకం చేసి దున్నేవారికి భూమి కావాలని సాయుధ పోరాటం నడిపి పోరాటంలో తొలి అమరుడు అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమరయ్య గారి 79వ వర్ధంతి స్ఫూర్తితో మరో మారు భూ పోరాటాలను కొనసాగిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో "భూ సదస్సు " రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు అధ్యక్షతన జరగగా సదస్సుకు ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం నర్సింహా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ అనేక మందికి ఉండడానికి ఇల్లు లేక దున్నుకొని జీవించడానికి భూమిలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో వెట్టిచాకిరి వ్యతిరేకంగా దున్న వాడికి భూమి కావాలని పోరాటాలు నడిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచితే నాటి భూస్వాములే నేడు పెట్టుబడుదారులుగా మారి వందలాది ఎకరాలను పరిశ్రమల పేరుతో, సెజ్ ల పేరుతో, ఫామ్ హౌజ్ ల పేరుతో కాజేస్తున్నారని విమర్శించారు.పేదలు గత 70, 80 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ ఉంటే పాలకులు మాత్రమే వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రాచకొండ ప్రాంతంలో మిగతా ప్రాంతాలలో వందలాది ఎకరాలు పేదలు సాగు చేసుకున్నారని వివిధ కారణాల పేరుతో కెసిఆర్ ప్రభుత్వం వారందరికీ నూతన పాస్బుక్కులు ఆపి వారి హక్కులను కాలరాచారని అన్నారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లాలో ఆరు మండలాలలో నాలుగు మున్సిపల్ పట్టణాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలని, చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం, సింగరాయ చెరువు, తూప్రాన్ పేట, చిన్న కొండూరు,ధర్మోజి గూడెం, పీపులపాడు,నాగారం, లింగోటం,లక్కారం తోపాటు వివిధ గ్రామాలలో ఉన్న భూ సమస్యను వెంటనే పరిష్కరించి పట్టాదారు పాస్బుక్ ఇవ్వాలని లేకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు గోశిక కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు, యాట బాలరాజు, పొట్ట వెంకటయ్య, జంగం అంజయ్య తోపాటు సాగుదారులు టి మల్లేష్, యాట వెంకటేష్, గోపాల్, కిష్టయ్య, సైదులు, శంకరయ్య, యాదయ్య, శ్రీకాంత్, వెంకటేశం, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మలిదశ ఉద్యమ కళాకారుడి పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు..... వర్ర వెంకటరెడ్డి- గంగాభవాని

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూలై:04

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందినతెలంగాణ మలిదశ ఉద్యమ కళాకారుడు తన యొక్క గానంతో, డప్పు దరువుతో, తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో తెలంగాణ ప్రజలకు ఉద్యమ ఆకాంక్షను రగిలించిన కలకొండ శ్రీను (బొట్టు శీను) (3-7-2025) నిన్న మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు గుండెపోటు కారణంగా స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ ఈరోజు (4- 7- 2025)వారి స్వగృహంలో(మాటూరు గ్రామంలో) కీర్తిశేషులు కలకొండ శ్రీను (బొట్టు శీను) పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి- గంగాభవాని మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, రాగడప మాజీ ఎంపీటీసీ మాదా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సామాజికన్యాయసమరభేరిసభకు

తరలి వెల్లిన ఆత్మకూరు (ఎస్) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్,(జులై 04)సూర్యాపేట:



హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో జరిగే సామాజిక న్యాయ సమరభేరి సభకు జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ నుంచి శుక్రవారం ఆత్మకూర్ (ఎస్) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి శిగ శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను 18 నెలల స్వల్పకాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. సామాజిక న్యాయ సమరభేరి సభకు తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల పెదవీరారెడ్డి, వంగేటి కేశవ రెడ్డి, ప్రతాపరెడ్డి జమండ్ల సత్యనారాయణ రెడ్డి, నాయని రామ్మూర్తి, గంపల శాంతి కుమార్ వి, సతీష్, తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

# స్వర్గీయ కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూలై:04



నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా ప్రధాన సెంటర్లో వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షుడు కొండూరు శోభన్ బాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్టిక్ ఇన్చార్జ్ కొండూరు శోభన్ బాబు, రీజన్ చైర్మన్ బచ్చు సతీష్, గందె మహేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకునూరి సత్యనారాయణ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఎస్.కె గౌస్ బాబా, రమణయ్య, రేపాల వెంకన్న, కొండూరు వెంకటేశ్వర్లు, గార్లపాటి మహేష్, కేశ శేఖర్, కట్ట మనోహర్, రేపాల సంతోష్, ఆర్యవైశ్య సంఘ నాయకులు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



# వివేకవర్ధినిలో మహనీయుల వర్ధంతి

ప్రజా గొంతుక/ కేసముద్రం /జూలై/4

శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం స్వామి వివేకానంద, దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికత విశిష్టతను హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దార్శనికుడు స్వామి వివేకానంద అన్నారు.తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరి పోసిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య అని అన్నారు.మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్క విద్యార్థి నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పనులతనిఖీలోసూర్ణగంటి అర్జున్

శ్రీకృష్ణ, మాతృశ్రీ కాలనీల్లో మౌలిక వసతులపై ఫోకస్ %-% సమస్యల పరిష్కారానికి హామీ రాజేంద్రనగర్, జూలై 4 (ప్రజా గొంతుక):



బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ కాలనీ మరియు మాతృశ్రీ కాలనీల్లో జరుగుతున్న డ్రైనేజ్ పనులను బీఎంసీ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఉదయం మార్నింగ్ వాక్ సందర్భంగా స్వయంగా పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వర్షాకాలంలో మురుగు నీటి నిలిచిపోయే పరిస్థితులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పారిశుధ్య పరిస్థితులు దారుణంగా ఉండటంతో తక్షణ చర్యలు అవసరం," అన్నారు. డ్రైనేజ్ పనులు నాణ్యంగా, వేగంగా పూర్తి చేయాల్సిందిగా సంబంధిత శాఖలను ఆదేశించామని వెల్లడించారు.ప్రజలతో ప్రత్యక్ష చర్చ %-% సమస్యలు గుర్తింపుతనిఖీల్లో భాగంగా అర్జున్ కాలనీవాసులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అభిప్రాయాలను నేరుగా వినిపించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఇంద్రకంటి శ్రీనివాస్, అమడపురం రాజు, రమేష్ బాబు, శేఖర్, రాఘవేందర్, రాజ్ కుమార్, నగేష్, డేవిడ్, కొండల్ రెడ్డి, రవీందర్ గౌడ్, చెన్నయ్య, బాలస్వామి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ముతియార్, చారి తదితరులు పాల్గొన్నారు.ప్రశంసల జల్లుస్థానికులు మాట్లాడుతూ "అధికారులకు ఎన్నోసార్లు వినతులు పెట్టినా స్పందన రాలేదు. కానీ అర్జున్ స్వయంగా వచ్చి పరిశీలించి, సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చారు. ఇది అభినందనీయం" అని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అభ్యర్థనపై స్పందించి స్వయంగా అడిగి తెలుసుకునే అర్జున్ ధోరణిని కొనియాడారు.ఈ తనిఖీకి కాలనీలోని పెద్ద సంఖ్యలో నివాసితులు హాజరై తమ సమస్యలు వివరించారు.నిలకడగా పరిష్కారాల దిశగా అడుగులుతనిఖీలో వెలుగులోకి వచ్చిన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైతే బడ్జెట్ కేటాయింపుల వరకు పరిగణలోకి తీసుకుంటామని అర్జున్ పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనే తన కర్తవ్యంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.

# ఎర్రగుంట మల్లయ్య కుటుంబాన్ని
## పరామర్శించిన మాచర్ల సంతోష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎర్రగుంట మల్లయ్య శుక్రవారం రోజున అనారోగ్యంతో మరణించినారు. కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి,తన వంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొలను మధు,ఎర్రగుంట వెంకటేష్, గుర్రం రాఘవేంద్ర,ఎర్రగుంట నర్సింహా,పొట్టబత్ని పురుషోత్తం,నారని భాస్కర్, ఎర్రగుంట సర్వయ్య,ఊదరి వెంకటయ్య,ఎర్రగుంట బాబు, కొయ్యడ పాండు,ఎర్రగుంట స్వామి ఉబ్బు శంకరయ్య, ఎర్రగుంట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి: పర్యావరణ పరిరక్షణ, స్థానిక అభివృద్ధికి కట్టుబడి

ప్రజా గొంతుక న్యూస్ జూలై 4 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(హైదరాబాద్ ) సింగరేణి సంస్థ తన బొగ్గు తవ్వకాల కార్యకలాపాలను పర్యావరణానికి హాని కలగకుండా, సమీప ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా నిర్వహిస్తోందని, సంస్థ అభివృద్ధిని స్థానిక ప్రజలు, పరిసర ప్రాంతాల అభివృద్ధికి అనుసంధానించడంపై అధిక ప్రాధాన్యత ఇస్తోందని సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ వెల్లడించారు.వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన "ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా పర్యావరణ హిత, బాధ్యతాయుత మైనింగ్" అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన సింగరేణి తరపున ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సంస్థ అవలంబిస్తున్న వినూత్న పద్ధతులను వివరించారు.పర్యావరణ హిత మైనింగ్ పద్ధతులుసింగరేణి సంస్థ సర్ఫేస్ మైనర్, ఇన్-పిట్ క్రషర్, డ్రాగ్ లైన్, కంటిన్యూయస్ మైనర్, లాంగ్ వాల్ వంటి అత్యాధునిక, పర్యావరణ హిత మైనింగ్ టెక్నాలజీలను ఉపయోగిస్తోందని బలరామ్ తెలిపారు. నిబంధనల ప్రకారం మొక్కలు నాటుతూ వనాలను అభివృద్ధి చేస్తోందని, ఇప్పటికే 7 కోట్ల 76 లక్షల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. బొగ్గు గనుల ప్రారంభం నుండి మూసివేత వరకు, ఆ తర్వాత కూడా మైన్ క్లోజర్ ప్లాన్‌లను నిబంధనల ప్రకారం కచ్చితంగా అమలు చేస్తున్నామని, యథాస్థితి పర్యావరణ పరిస్థితులను పునరుద్ధరించడానికి, సమీప గ్రామాల అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక చొరవ చూపుతున్నామని ఆయన పేర్కొన్నారు.నీటి వినియోగం, భూగర్భ జలాల పెంపుసింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల నుంచి లభించే సుమారు 1,205 లక్షల కిలోలీటర్ల నీటిలో కంపెనీ అవసరాలు పోగా, మిగిలిన 820 లక్షల కిలోలీటర్ల నీటిని స్థానిక ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు. ఇందులో 465 లక్షల కిలోలీటర్ల నీటిని సమీప చెరువులు, కుంటలలోకి పంపిస్తుండగా, మిగిలిన 330 లక్షల కిలోలీటర్ల నీటితో స్థానికులు తమ పంట పొలాలను సాగు చేసుకుంటున్నారని, మొత్తం మీద సింగరేణి అందించే నీటితో 13,625 ఎకరాలలో సేద్యం జరుగుతోందని వివరించారు.భూగర్భ జలాల పెంపుదల కోసం "నీటి బిందువు - జల సింధువు" కార్యక్రమం కింద 62 కొత్త చెరువులను నిర్మించామని, 45 పాత చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టామని బలరామ్ తెలియజేశారు. మూసివేసిన ఓపెన్ కాస్ట్ గనుల నీటి సంపులలో నీటి నిల్వను కొనసాగించడం ద్వారా సమీప ప్రాంతాలలో భూగర్భ జలాల పెంపుదల సాధ్యమైందని ఆయన అన్నారు.ఉపాధి, సామాజిక సంక్షేమంపాత గనులకు సంబంధించిన భవనాల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ప్రారంభించినట్లు బలరామ్ తెలిపారు. సమీప గ్రామాల నిరుద్యోగ యువతకు, మహిళలకు అనేక రకాల ఉచిత ఉపాధి శిక్షణలు అందిస్తున్నామని, ప్రతినెల సమీప గ్రామాల్లో ఉచిత మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.సౌర విద్యుత్, వ్యవసాయ అభివృద్ధిసింగరేణిలోని ఖాళీ ప్రదేశాల్లో ఇప్పటికే 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, రెండవ దశ ప్లాంట్లు పూర్తయిన తర్వాత సింగరేణి సంస్థ నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా గుర్తింపు పొందనుందని బలరామ్ పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంప్‌ల మీద కూడా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గనులకు సమీపంలోని గ్రామాలలో వ్యవసాయ అభివృద్ధి కోసం 20 వ్యవసాయ చెరువుల్లో పూడిక తీత చేపట్టామని, సింగరేణి చేపట్టే భారీ ప్లాంటేషన్ పనులు, ఇతర ఔట్‌సోర్సింగ్ పనుల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.మొత్తం మీద సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి, స్థానిక ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలను చేపట్టిందని, వీటిని ఇకపై కూడా కొనసాగిస్తామని శ్రీ బలరామ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి-1 ఓపెన్ కాస్ట్ మూసివేసిన తర్వాత చేపట్టిన పర్యావరణ చర్యలపై ఒక లఘు డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ప్రదర్శించారు.ఈ సదస్సులో సింగరేణితో పాటు కోల్ ఇండియా, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్, టాటా స్టీల్ కంపెనీ, వేదాంత, హిండాల్కో, ఎన్ఎండిసి వంటి ఇతర సంస్థలు, కొన్ని విదేశీ సంస్థలు తాము చేపడుతున్న మైన్ క్లోజర్ ప్లాన్‌లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరించాయి.ఈ సదస్సులో ఛైర్మన్‌తో పాటు సింగరేణి తరపున డైరెక్టర్ (ఈ %ఌ% ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి అమరుడి వర్ధంతి ఘనంగానిర్వహించినకురుమ సంఘం

దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మామిడిపల్లి జంగయ్య, కర్రె మధుసూదన్, శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్ శంషాబాద్, జూలై 4 (ప్రజా గొంతుక)



తెలంగాణ త్యాగ గాథల స్ఫూర్తిగా నిలిచిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కర్రె మధుసూదన్, శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు."కొమురయ్య త్యాగాలు కొత్త తరానికి మార్గదర్శకం" %-% మామిడిపల్లి జంగయ్య"నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి వీరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన ఆశయాల సాధన దిశగా నేటి తరం కృషి చేయాలి," అని మండల అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య అన్నారు."కొమురయ్య పోరాటం తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం" %-% కర్రె మధుసూదన్"తెలంగాణ ఉద్యమ చరిత్రలో దొడ్డి కొమురయ్య స్థానాన్ని మరవలేం. ఆయన చేసిన త్యాగం వెలకట్టలేదని, కొత్త తరం యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని" కురుమ సంఘం నాయకుడు కర్రె మధుసూదన్ చెప్పారు."కొమురయ్య ఆశయాలే తెలంగాణ నిర్మాణానికి బలమైన పునాదులు" %-% శీలం కృష్ణ"ప్రజల హక్కుల కోసం అణచివేతకు తలొగ్గకుండా పోరాడిన కొమురయ్య జీవితం, నేటి పాలకులకు ఆత్మపరిశీలనకు తావిస్తుంది," అని శీలం కృష్ణ అభిప్రాయపడ్డారు.స్థానిక ప్రజలు, యువత భారీగా హాజరు %-% పౌరభోజనంతో ముగింపు,ఈ కార్యక్రమానికి స్థానికులు, యువత, కురుమ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం తరపున పౌరభోజనాన్ని ఏర్పాటు చేశారు.



# "అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు" డివైఎఫ్ఐ స్పష్టం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నిరుద్యోగుల హక్కుల సాధన కోసం "చలో సచివాలయం" కార్యక్రమాన్ని చేపట్టిన భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పిలుపును నిలువెత్తు అడ్డుకునేందుకు ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం తీవ్రంగా ఖండించబడుతోంది. డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ధం సైదులు ఈ చర్యలను సదరు ప్రభుత్వ నిరుద్యోగ వ్యతిరేక ధోరణికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి స్పష్టమైన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి. నిరుద్యోగ భృతి రూ. 4000ను వాగ్దానం చేసిన విధంగా వెంటనే అమలు చేయాలి," అని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, కాలయాపన చేయడం సరికాదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనలో విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా "రాజీవ్ యువ వికాసం" పథకాన్ని అందరికీ వర్తింపజేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటిదాకా అమలు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. "సమస్యలు పరిష్కరించకపోతే ఎంతటి అరెస్టులు, నిర్బంధాలు పెట్టినా, ఉద్యమాలను ఆపలేరు. చలో సచివాలయం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాం. నిరుద్యోగుల సమ్మేళనంతో, ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు చేపడతాం," అని ఆయన హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం కెఎల్ఆర్

మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మహేశ్వరంలో దండు కట్టిన కాంగ్రెస్ సైనికులు
చలో ఎల్బీ స్టేడియం కార్యక్రమానికి కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తో పాటు .. మరియు మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రమేష్, లోకేష్ రెడ్డి,రాష్ట్ర రాజధాని హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాక సందర్భంగా టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేలర్ ఆదేశాల మేరకు సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో..కాంగ్రెస్ పార్టీ ముఖ్య విభాగాలు, అదేవిధంగా ముఖ్య కార్యకర్తలు మల్లికార్జున ఖర్గే సభకు భారీ కేఎల్ఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిహెచ్ యాదయ్య నేతృత్వంలో ప్రదర్శనగా బయలుదేరడం విశేషం. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగాన్ని రూపుమాపే విధంగా భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతోందని ఇందులో భాగంగానే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగిందని రాజన్న పై జరుగుతున్న కుట్రను ముక్తకంఠంతో నిలదీసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చుతారని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆరోపించారు. రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు బలపరచాలని అన్నారు. బీజేపీ పాలనలో దళిత, గిరిజన మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరిచి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరచడం జరిగిందన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ సమీకరణతో ముందుకు రావడం పట్ల ఆయా మండలాల అధ్యక్షులను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను, వివిధ విభాగాల నాయకులకు కార్యకర్తలకు ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శుక్రవారం రోజున మాజీ ముఖ్య మంత్రి,కే రోశయ్య జయంతిని మండల ప్రజా పరిషత్ చౌటుప్పల్ కార్యాలయంలో జరుపబడింది. ఇట్టి కార్యక్రమంలొ వారి చిత్ర పటానికి పూలమాల వేసి ,నివాళులు ఆర్పించడం జరిగినది, ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ బి సందీప్ కుమార్ ఏఈ నితీష్ కుమార్ ఎం పి ఓ వి అంజిరెడ్డి కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా శుక్రవారం ఫ్రైడే - డ్రైడే కార్యక్రమములో భాగముగా మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగినది. మధిర మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది అందరూ ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అలాగే ప్రతి వార్డులో కూడా ఫ్రై డే - డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా మరియు టైపాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అలాగే వాడకంలో లేని కులార్లు తొట్టిలు మరియు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లు మెప్మా ఆర్పీ లు మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ తోట స్రవంతి అంతిమ యాత్రలో పాల్గొన్న రాజారపు ప్రభుదేవ్

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:





ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి అంతక్రియలో రాజారపు ప్రతాప్ తనయుడు రాజారపు ప్రభుదేవ్ పాల్గొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు రాజారపు ప్రభుదేవా మాట్లాడుతూ ప్రతి నిత్యం గ్రామానికి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండే తోట స్రవంతి అకాల మరణం తీరని లోటని అన్నారు గ్రామ సర్పంచ్ గా పెద్దపెండ్యాల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేశారు కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ యాదగిరి,జానీ పాషా సృజన్ కుమార్,అభిలాష్ ,ప్రణయ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు........

# మాజీ సర్పంచ్ పాడే మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- మాజీ సర్పంచ్ తోట స్రవంతి అకాల మరణం బాధాకరం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి అంత్యక్రియల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని స్వయంగా పాడే మోసారు ప్రతి నిత్యం గ్రామానికి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండే తోట స్రవంతి అకాల మరణం తీరని లోటని అన్నారు గ్రామ సర్పంచ్ గా పెద్దపెండ్యాల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించరు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేశారు మృతురాలి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు......



# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్కార్యక్రమంలో

పాపన్నపేట మండల నాయకులు ప్రజాగొంతుక (పాపన్నపేట, జూలై 4)

జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో టీపీసీసీ ఆధ్వర్యంలో, ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు మండల నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ .. పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, సన్నధాన్యానికి బోనస్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మరియు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా పేరుతో అమాయక ప్రజలను మోసం చేసిన ముగ్గురు ఘరానా కేటుగాళ్లను ను అరెస్టు చేసిన మిర్యాలగూడ-వన్ టౌన్ పోలీస్...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూలై:04



నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఆర్కే ఎంటర్ప్రైజెస్ అనే పేరుతో ఒక మల్టీ లెవల్ సంస్థను స్థాపించి, మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో అమాయక ప్రజలను లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన ముగ్గురు ఘరానా మోసగాళ్ళనుచాకచక్యంగా పట్టుబడి చేసిన మిర్యాలగూడ-వన్ టౌన్ పోలీసులు...వారి వద్దనుంచి సుమారు రూ. 70,00,000/- విలువ గల మోసగించిన సొత్తు ను స్వాధీనము...స్వాధీన పరుచుకున్న సొత్తు వివరాలు:నగదు రూ. 6,55,500/-...మోసము చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన రెండు ఓపెన్ ఫ్లాట్ల మరియు ఒక ఇంటి దస్తావేజు...మోసం చేసిన సొమ్ముతో ముడి మాణిక్యం గ్రామంలో లీజుకు తీసుకుని నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ దస్తావేజు...ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఆఫీసు లోని ఫర్నీచర్ (టేబుల్స్, చైర్స్ , అల్మరి)...స్కూటీలు2, పల్సర్ బైక్)వాషింగ్ మెషీన్ వాటర్ ప్యూరిఫైర్ ...లాప్ టాప్ కంప్యూటర్...బాధితులకు ఇవ్వడానికి తయారు చేసిన బ్రౌచర్ లు... మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ నుండి మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్.ప్రజలు ఎవరు ఇటువంటి మల్టీ లెవల్ ,లక్కీ డ్రా పేరిట ఏర్పాటు అయ్యే సంస్థలలో సభ్యులుగా చేరి మోస పోకండి...ఇటువంటి కేటుగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి...లక్కీ డ్రా పేరుతో అమాయకులను ఎ రవేసి రంగురంగుల బోర్చర్లతో ఆకర్షిస్తారు...కట్టిన పైసలన్నీ తిరిగి వాపసిస్తామని ఆశ చూపుతారు...ప్రజల సొమ్ముతో ఏజంట్లు, సబ్ ఏజంట్లను ఏర్పాటు చేసి కమిషన్ పేరు మీద డబ్బులు ఖర్చు చేసి సంస్థను స్థాపించి, చివరగా బోర్డు తిప్పివేసి ప్రజలను మోసము చేస్తారు...ఇటువంటి సంస్థల గురించిన సమాచారమును పోలీసు వారికి తెలియజేయండి...ఇటువంటి సంస్థలలో ఏజంట్ లు గా చేరిన వారు కూడా నేరస్థులే.... కావున ప్రజలు ఎవరు ఇటువంటి సంస్థలను నమ్మ వద్దు...మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు ఆధ్వర్యంలో ఈ కేసును చాకచక్యంగా చేధించిన , సీఐ, సిహెచ్.మోతీరామ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, మిర్యాలగూడ-వన్ టౌన్, ఎస్.ఐ. ఏ. సైదిరెడ్డి, కానిస్టేబుల్స్: ఎన్.శ్రీను, జీ నర్సింహా, ఎం సైదులు, బి. వీరబాబు, షేక్. తమీజుద్దీన్, ఆర్. సైదులు, బి. ప్రసాద్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కల్లు గీత కార్మికుడి కుటుంబానికి గోపా

## డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ పరామర్శ

ప్రజాగొంతుక/ కేసముద్రం / జూలై/ 4

అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన బబ్బురు రవి భార్య యాక లక్ష్మి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఇటీవల మరణించగా మృతురాలి కుమారుడు కార్తీక్, కుమార్తె సుష్మలను శుక్రవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలు యాక లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం అందజేశారు.కార్యక్రమంలోలి %ఖ+ఖూ% మండల అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ గంధసిరి సోమయ్య, మోడం రాజు,ఈర యాదమ్మ,సింగని మల్లేష్,షేక్ జానీ, గంగపురపు వెంకన్న, గంధం సంతోష్,షేక్ సైదులు,,వెంకన్న, విజేందర్,కృష్ణ, సాంబయ్య,,యాకన్న, సతీష్,రవి,హరీష్,రఫీ, ఆశూ,హర్షిత్,విజేందర్, రవి,కిషన్,అరవింద్, విజేందర్,సోమయ్య, ప్రణయ్,రంగయ్య, సద్దాం,మొగిలి,సత్యం, సుధాకర్,రాము,రమ, జ్యోతి,శ్రావణి, జయమ్మ,శోభ, ఫాతిమా,కొమురమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందిఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

బీజేపీ కుట్రలకు ప్రజాస్వామ్యమే బలైపోతుంది %-% తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఎల్బీ స్టేడియం సభ కోసం షాద్‌నగర్ కాంగ్రెస్ నేతృత్వంలో భారీ కన్వాయ్ 600 వాహనాలు%ా% 3000 మంది కార్యకర్తలతో శక్తి ప్రదర్శన షాద్‌నగర్, జూలై 04(ప్రజా గొంతుక




ఈ దేశంలో అన్ని వర్గాలకు సమానత్వం, అట్టడుగు వర్గాలకు వాస్తవమైన సంక్షేమం రావాలంటే కాంగ్రెస్ పాలన తప్ప మరోదారిలేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సోమవారం జరిగిన జై బాపూ %-% జై భీమ్ %-% జై సంవిధాన్ సభ కోసం షాద్‌నగర్ నియోజకవర్గం నుండి 600 వాహనాల్లో 3000 మంది కార్యకర్తలతో భారీ కాన్వాయ్ బయలుదేరింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా నాశనం చేయాలన్న కుట్ర చేస్తోంది.సామాజిక న్యాయం, రిజర్వేషన్లకు ముప్పుగా బీజేపీ మారుతోంది.దేశవ్యాప్తంగా జై బాపూ %-% జై భీమ్ %-% జై సంవిధాన్ అనే నినాదాలతో ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాలు కాంగ్రెస్ చేపట్టింది.బీజేపీని ఓడించాలంటే... ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలంటే... కాంగ్రెస్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం అత్యవసరం."అనంతరం మాట్లాడుతూ, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు బీజేపీ పాలనలో దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలు భద్రత లేని పరిస్థితుల్లో జీవిస్తున్నారు.బీజేపీ చేతుల్లో ప్రజాస్వామ్యం కలవరపడుతోంది.అందుకే ఈ ఎల్బీ స్టేడియం సభ ప్రజల్లో నూతన స్ఫూర్తిని, నూతన నమ్మకాన్ని నింపుతుంది.నిజాలు వెల్లడించి ప్రజల్లో చైతన్యం రేపడం కాంగ్రెస్ పార్టీ ధర్మంగా భావిస్తోంది."నియోజకవర్గం నలుమూలల నుండి సమన్వయంతో కార్యకర్తలను తరలించటం గర్వకారణం. ఇది కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నిదర్శనం" అని విశాల అన్నారు.ఈ భారీ కన్వాయ్‌కి షాద్‌నగర్ నియోజకవర్గంలోని 6 మండలాలు, 2 మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు, మండల నాయకులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, ఇంకా పార్టీ సీనియర్ కార్యకర్తలు, నాయకత్వ బృందాలు పూర్తి స్థాయిలో సమన్వయం చేశారు.ప్రతి వాహనాన్ని వేరు వేరు బృందాలు పర్యవేక్షించడంతో, ఎల్బీ స్టేడియం సభకు షాద్‌నగర్ నియోజకవర్గం నుండి అత్యుత్తమ ప్రాతినిధ్యం నమోదైంది.సభ విజయవంతం కోసం పనిచేసిన మీడియా ప్రతినిధులు, నాయకత్వ బృందం, ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు.ఈ సభ కేవలం ఒక కార్యక్రమం కాదని, దేశ రాజకీయ దిశను మార్చే నూతన బీజం కావచ్చని నాయకత్వం ధీమాగా పేర్కొంది.

## రక్తదాత సుఖీభవ గ్రూప్ ద్వారా అత్యవసర సమయంలో రక్తదానం చేస్తున్న.....అమీర్అలి ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:04




రక్తదానం గురించి ప్రజలకు ఉండే అపోహ తొలగించి రక్తదానం చేసేందుకు యువతని ప్రోత్సహిస్తున్న అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాత సుఖీభవ గ్రూప్ ఏర్పాటు చేసిరక్తదాతలకి రక్త కొరత ఉండే పేషెంట్ కి వారధి గా రక్తదాత సుఖీభవ గ్రూప్ఉంది ఈ గ్రూప్ లో వివిధ బ్లడ్ గ్రూప్ లకి సంబంధించిన రక్తదాతలు 118 మంది సభ్యులు గా ఉండిఆపద సమయంలో మహిళలకి ప్రసవ సమయంలో రక్తం అందించటం జరుగుతుంది ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు మూడు నెలల వ్యవధిలో రక్తదానం చేసేందుకు ఆవకాశం ఉంటుంది రక్తదానం చేద్దాం ప్రాణ దాతలు గా నిలుద్దాం అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హలియా లో నిర్వహించిన తలసేమియ వ్యాధి భాదితుల సహాయార్థం రక్తదాన శిబిరం కి దూర ప్రాంతాల నుండి సైతం వచ్చి రక్తదానం చేసిన యువతకి పేరు పేరున కృతజ్ఞతలు

## సైనిక్ స్కూల్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

- పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:




శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ధర్మసాగర్ మూడవ మండల మహాసభ బీ.హేమంత్ అధ్యక్షతన ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ధర్మసాగర్ ఎల్కుర్తి శివారులో సర్వేనెంబర్ 160 గల భూమిలో సైనిక్ స్కూల్ ను ప్రతిపాదిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపోజల్ ఇచ్చి 50 ఎకరాల భూమిని రెవేన్యూ డిపార్ట్మెంట్ సర్వే చేసి క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది ఇటీవల కాలంలో ప్రభుత్వం మారిన తర్వాత గత ప్రభుత్వంలో ఇచ్చిన ప్రపోజల్స్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మసాగర్ మండలం ఏలుకుర్తి శివార్లో ఏర్పాటు చేయాల్సిన సైనిక్ స్కూల్ ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో కి తరలిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్న తరుణంలో ప్రస్తుత ప్రభుత్వం లోకల్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకొని సైనిక్ స్కూల్ ని ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి శివారులో సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు అదేవిధంగాసంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వర్షాకాలం వచ్చిన తరుణంలో సంక్షేమ హాస్టల్లో కిటికీలకు జాలిలు హాస్టళ్లకు కాంపౌండ్ వాల్, తదితర సమస్యలు ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాకాలం వచ్చిన సందర్భంలో వర్షపు నీరుకు పాత హాస్టల్ భవనాలు గోడలు కూలి అతి పెద్ద ప్రమాదం పొంచి ఉందని శిథిలవస్థలో ఉన్న భవనాలను కూల్చి నూతన భవనాలు నిర్మించాలని, ఎస్సీ, బీసీ, సంక్షేమ హాస్టల్లో, కేజీబీవీ, ఎం జె పి, సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లావ్యాప్తంగా సమయపాలన పాటించని వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల జిల్లావ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురై విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ ని అటెండర్స్ ని రిక్రూట్ చేయాలని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలో సమస్యలు గుర్తించి సదుపాయాలు కల్పించాలని వర్షాకాలంలో పాఠశాలలో అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు, ఈగలు పాములతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయని వాటి శుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని వీటిపై ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారం చేస్తూ లాభార్జన ధ్యేయంగా జిల్లా కేంద్రంలో విరజిల్లుతున్నాయని,వీటిని ప్రభుత్వం నియంత్రించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు, ధర్మసాగర్ మండల కార్యదర్శి, శ్రీపతి వినయ్, మండల నాయకులు వై రితీష్, ఎం ఈశ్వర్, సిహెచ్ సాత్విక్, ఏ సంతోష్ నంద, కే. అభినయ్. డి. విశాల్, ఎండి. మహేష్, కే అజయ్, జి సాహిత్. టి అరవింద్, ఎస్ సాయి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?..

బిఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల యూత్ కార్యదర్శి పల్స కిరణ్ గణేశ్ గౌడ్ ని అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు... అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని కొనసాగించలేవ్ రేవంత్ రెడ్డి... ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. మండల్ యూత్ కార్యదర్శి పల్స కిరణ్ గణేష్ గౌడ్ మాట్లాడుతూ...నిరుద్యోగులు చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో భాగంగా ఉదయం అరెస్ట్ చేసినా పోలీసులు.ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేసినా రేవంత్ రెడ్డి.ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని చెప్పిండో తక్షణమే జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు నిర్బంధపాలన కొనసాగిస్తున్నాడు..ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూన్న%శీ% అరెస్ట్ చేసినా వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.... పల్స కిరణ్ గణేష్ గౌడ్ కందుకూరు మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శి

# బాల్య వివాహాల నిరోధక చట్టం అవగాహన విజ్ఞాన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:




ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన బాల్య వివాహాలు నిరోధక చట్టం అవగాహన విషయాల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి దేశ్ పాండే మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా అమ్మాయికి 21 ఏళ్లు నిండకుండా అబ్బాయికి పెళ్లి చేయడం అంటే బాల్య వివాహం అన్నట్టే లెక్క. బాల్యవివాహాల వల్ల ఆ జంటలకు శారీరకంగా మానసికంగా ఎన్నో సమస్యలు వస్తాయి సమాజ అభివృద్ధికి బాల్య వివాహాలను గూర్చి సమాజంలో తగు అవగాహన కలిగించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు తదనంతరం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విభాగం అత్యంత ప్రతిభావంతంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఓపెన్ స్కూల్లో చేరుటకు పదవ తరగతి ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేయుటకు అలానే, అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఆల్ ఇన్ సొసైటీ అనే కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేర్చే ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా అనిల్, జేవియర్ లు విషయ నిపుణులుగా విద్యా కార్యాశాలను నిర్వహించారు.....

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025

# దొడ్డి కొమురయ్య అమరత్వం.. మరువలేనిది.

**సిపిఐ మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి దత్తు నాయక్**

**ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. దత్తు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ధీరుడు నూనూగు మీసాల యుక్తవయసులోనే తన ఉడుకు నెత్తురుతో నేల తల్లికి రక్త తిలకం దిద్ది, పోరు శంఖం ఊదిన ధీరుడు దొడ్డి కొమురయ్య. అణిచివేతలే తిరుగుబాటుకు పురుడు పోస్తాయనేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక నిదర్శనమైతే, సామాన్యులు త్యాగాలతో అసామాన్యులుగా చరిత్రలో నిలిచిపోతారనేందుకు నిలువెత్తు సాక్ష్యం దొడ్డి కొమురయ్య. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచివేత, అరాచకాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాట తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం, దోపిడి, అణచివేతలపై నిస్వార్థంగా, ధైర్యంగా పోరాడేందుకు స్ఫూర్తి పతాకం.దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడు. నిజాం పాలనలో భూస్వాములు, దొరలు రైతులను, కూలీలను దోపిడీ చేస్తూ, వెట్టిచాకిరీ, అన్యాయమైన పన్నులతో అణచివేస్తున్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు, కమ్యూనిస్టు నాయకులు ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు. కొమురయ్య అన్న దొడ్డి మల్లయ్య కమ్యూనిస్ట్ పార్టీ కడవెండి గ్రామ నాయకుడు. ఆయన ప్రభావంతో ఉద్యమంలో చేరాడు.జనగామ జిల్లా కడవెండి గ్రామంలో విసునూరు రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ దొరసాని లేవీ కోసం రైతులను, వెట్టిచాకిరి కోసం వృత్తిదారులను పెట్టే చిత్ర హింసలను తట్టుకోలేక సమ్మెకు దిగారు. తమ సమస్యలపై 1946 జులై 4న శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. అప్పుడే గొర్రెలకాడినుండి తినడానికి ఇంటికి వచ్చిన దొడ్డి కొమురయ్యకు నిరసన ప్రదర్శన విషయం తెలియగానే గొడ్డలి భుజాన పెట్టుకొని ఉత్సాహంతో పరిగెత్తి ప్రదర్శన ముందు వరుసలో చేరాడు. సమ్మె డిమాండ్ల నినాదాలతో కదులుతున్న ర్యాలీ జానకమ్మ దొరసాని గడి ముందుకు రాగానే విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గూండాలు గడి గోడలపై నుండి కాల్పులు జరిపారు. గూండాల తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి దొడ్డి కొమురయ్య నేలకొరిగాడు. ఆయన బలిదానం ప్రజలలో ఆగ్రహ జ్వాలలను రగిల్చింది, రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికింది. ఉద్యమం మరింత ఉధృతమైంది.ఆనాటి రైతాంగాన్ని ఉత్తేజపరిచినట్లే, నేటికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై పోరాడేందుకు స్ఫూర్తినిస్తూనే ఉంది.కొమురయ్య లాంటి సామాన్య వ్యక్తులు అన్యాయాన్ని ఎదిరించిన తీరు, ఈ రోజు రైతులకు, కార్మికులకు స్ఫూర్తినిస్తుంది. వ్యవసాయ సంక్షోభం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, బలవంతపు భూ సేకరణ వంటి సమస్యలు రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయి. ఉపాధి లేమి వ్యవసాయ కూలీల జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు పోరాటాలు జరుగుతున్నాయి. మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఉద్యమం ఇటువంటి అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన సమరమే. ఆయన త్యాగం, ధైర్యం ప్రజలు ఐక్యంగా నిలబడి పోరాడితే ఎటువంటి అణచివేతనైనా ఎదుర్కొనవచ్చని నిరూపిస్తుంది.కొమురయ్య పోరాటం కేవలం కోసం మాత్రమే కాదు, సామాజిక సమానత్వం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం కూడా. కుల, వర్ణ వివక్షలు, సామాజిక అసమానతలు ఈ రోజు కూడా సమాజంలో కొనసాగుతున్నాయి. మతోన్మాదం పడగవిప్పి బుసలు కొడుతోంది. దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మహిళలు, ఇతర అణగారిన తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు, హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమాలు కొమురయ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. ఆయన త్యాగం, సమానత్వం కోసం పోరాడే ప్రతి వ్యక్తికి బలాన్నిస్తుంది. కొమురయ్య మరణం వేలాది మంది గ్రామస్తులనే కాదు, నిజాం సంస్థానంలోని ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చి సాయుధ పోరాటానికి సిద్ధం చేసింది. ఈ సామూహిక ఐక్యత ఆనాటి పోరాటానికి కీలకం. ఈ రోజు కూడా, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రజల ఐక్యత అవసరం. కానీ కులం, మతం, ప్రాంతం వంటి వివిధ అస్థిత్వాల పేరుతో పాలక వర్గాలు ప్రజలను చీలుస్తున్నారు. దొడ్డి కొమురయ్యను ఒక కులానికి పరిమితం చేసి, ఆయన త్యాగాన్ని వక్రీకరించే కుట్రలు జరుగుతున్నాయి. కుల, మతాలకతీతంగా కొమురయ్య త్యాగం ప్రజలందరినీ ఐక్యం చేసే పోరుబాటలో నిలిపింది. మనకు ఐక్యత ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది.కొమురయ్య కేవలం 19 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను అర్పించాడు. ఈ రోజున్న యువత సామాజిక మార్పు కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా గొంతెత్తాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. పాలక వర్గాలు యువతను డ్రగ్స్, మద్యం, అశ్లీలత వంటి పెడ మార్గం వైపు ద మళ్ళిస్తున్నారు, నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొమురయ్య ధైర్యం, యువతకు తమ శక్తిని, బాధ్యతను గుర్తుచేస్తుంది. దారి చూపుతుంది. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కర్రోల చంద్రయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏ .రాజు, సిపిఐ మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్ మునగపాటి నవీన్, బాలయ్య, మహేందర్ రమేష్, కృష్ణ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం

యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపల్లి రాము యాదవ్
యాద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య కు ఘన నివాళి
ప్రజా గొంతుక న్యూస్, (జులై 04)సూర్యాపేట:



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపల్లి రాము యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద శుక్రవారం యాద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించి ఘనంగా నిర్వహించి మాట్లాడారు. దొడ్డి కొమరయ్య పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జమీందారీ, ఖాసీం రజ్వీ, నిజాం నిరంకుశ, దొరల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడయ్యాడని కొనియాడారు. తెలంగాణ ప్రజలను చైతన్యపరిచి పోరాట బాట పట్టించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారి వీరబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, గౌరవ అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, గౌరవ సలహాదారు మన్నే యాదగిరి యాదవ్, నాయకులు బత్తుల దశరథ యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, దొంగరి మహేష్ యాదవ్, అల్లి నాగయ్య యాదవ్, వీరబోయిన నాగయ్య యాదవ్, మెంతబోయిన సైదులు యాదవ్, దేవరాజు యాదవ్, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌలిదొడ్డి బసవతారక నగర్ లో పేదల గుడిసె వాసులకు అండగా ఉంటాము - తీన్మార్ మల్లన్న



శేరిలింగంపల్లి ప్రతినిది, జులై 04 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్‌లో గౌలిదొడ్డి బసవతారక నగర్‌లోని సర్వే నెం. 36, 37 లోని ప్రభుత్వ భూమిపై గత 30 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల స్థానిక ప్రజా ప్రతినిధుల ఆదేశాలతో ఈ గుడిసెలు తొలగించిన ఘటనపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. ఈ విషయం పై బాధితుల కోరిక పై ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న గురువారం బసవ తారక్ నగర్ ను సందర్శించి బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే స్పందించారు. స్థానికంగా కబ్జాకు గురైన ఇళ్ల స్థలాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం బాధితులతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, వారి సమస్యలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జెఏసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, బిసి పొలిటికల్ జె.ఏ సి సమన్వయకర్త బందారపు నర్సయ్య, బిసి జెఏసి నాయకులు తిరమని నాగరాజు,శేరిలింగంపల్లి నాయకులు అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, ముద్దంగుల తిరుపతి, సీనియర్ నాయకులు కృష్ణ, సలహాదారుడు అర్. కే. సాయన్న, మహిళా నాయకురాలు సరోజనమ్మ, సంగమ్మ, లింగంపల్లి అధ్యక్షురాలు అనిత, నాగమణి, విజయలక్ష్మి, పుణ్యమ్మ, సునంద స్థానిక బిసి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేత

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 04 (ప్రజాగొంతుక) :

పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. శు క్రవారం వివేకానందనగర్ లోని కార్యాలయంలో హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ జాఫర్ కు రూ.2,50,000/- విలువజేసే ఎల్వోసీ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, జులై 04 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ బస్తీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త పైపులైన్ల నిర్మాణం చేపడుతామని జలమండలి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అదిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, జలమండలి వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, లింగారెడ్డి, సురభి కాలనీ అధ్యక్షులు శేఖర్, కొందండ రామ్, కుమార్, కొండల్ రెడ్డి, నయీమ్, ఆశ్రఫ్, నరసింహా, కొండల్ రావు, మహిళలు లక్ష్మి, కుమారి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే నా లక్ష్యం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



భారత్ జోడో యాత్రతో దేశంలోని ప్రతి పేదవాడి సమస్యలు తెలుసుకుంటూ,ముందుకు కదులుతున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం తన లక్ష్యమని,కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు.తాను బీసినని,బీసీల కోసం కడదాకా కొట్లాడుతా అంటూ ఆయన ప్రకటించారు.తన సతీమణి,రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో,గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో భేటీ అయ్యారు,వరంగల్ జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు,కొండా దంపతులు సుదీర్ఘంగా వివరించారు.వారు చెప్పిన అంశాలు మీనాక్షి నటరాజన్ సావధానంగా విన్నట్టు తెలిపారు.తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్ళగా అన్ని అంశాలు పరిష్కరిస్తానని,సానుకూలంగా మీనాక్షి చెప్పినట్టు వివరించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ....తాను అణగారిన వర్గాల కోసం పని చేస్తానని,ఆ వర్గంలో తాను బలమైన నేతను అయిందున అందరూ తన దగ్గరికి వస్తారని అన్నారు.పేదల సమస్యలు తీర్చుతున్నాను.కాబట్టే,జనం తన దగ్గరికి వస్తారని చెప్పుకొచ్చారు.తనకి ప్రజాబలం ఉందని,పనిచేసే వారిపైనే రాళ్ళు వేస్తారని,నడిచే ఎద్దునే పొడుస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని మీనాక్షితో చెప్పానన్నారు.తమను పార్టీ ఉపయోగించుసుకోవాలని చెప్పినట్టు వెల్లడించారు.తన సేవలు పార్టీకి అవసరమని మీనాక్షి ఉద్ఘాటించినట్టు వివరించారు.కాంగ్రెస్ పార్టీని బతికించడమే తన ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలని ఉందని చెప్పారు. బీసీ బిడ్డ అయిన టి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు అండగా నిలుస్తానని,వివరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకలో జోరుగా మట్టి తవ్వకాలు.

కనుమరుగవుతున్న కొండలు, గుట్టలుమూడు పువ్వులు.. ఆరుకాయలుగా.. మట్టి వ్యాపారం
అధికారుల కనుసైగల్లోనే అక్రమ మట్టి తవ్వకాలు.?తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్




తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాక పాలేరు నియోజకవర్గం లో. మట్టి తవ్వకాలు. జోరుగా నడుస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా పగలు రాత్రి తేడా లేకుండా ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేస్తుండడంతో గ్రామంలో సహజ సిద్ధంగా వెలిసిన కొండ లు, గుట్టలు కరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం. బచ్చోడు తండా జూపేడ గ్రామం లో మధ్య . జోరుగా మట్టి నీ అక్రమమ్మగా తరలిస్తున్నారుమట్టి తవ్వకాలు చేస్తుండడంతో గ్రామంలో సహజ సిద్ధంగా వెలిసిన కొండ లు, గుట్టలు కరిగిపోతున్నాయి.. స్థానికులు అడ్డుకున్నా అక్రమార్కులు ఆగడం లేదు. రెవెన్యూ, పోలీసు అధికారులకు నెలనెలా మామూళ్లు ఇచ్చి దందా నడిపిస్తున్నారా.? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మండల పరిధిలోని.బచ్చోడు నుండి కూసుమంచి మండలం గైగోలపల్లి. ప్రభుత్వ రహదారి.కి కావలసిన మట్టిని . జుపెడ రెవిన్యూ నుండీ. ప్రభుత్వ భూములు, రైతుల భూముల నుండి అక్రమంగా రవాణా చేస్తున్నారు.జేసీబీలు ప్రోక్లైన్ల సహాయంతో భారీ టిప్పర్లు, ట్రాక్టర్లలో మట్టిని రవాణా చేస్తున్నారు.పేరుకి .ప్రభుత్వ రహదారులకు అని.చూపుతూ వెంచర్ల నిర్వాహకులతో బేరం కుదుర్చుకుని మట్టిని తరలిస్తున్నారు.అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో టిప్పర్‌కు రూ. 5వేల నుంచి రూ.7 వేల వరకు, ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 3వేల నుంచి రూ.4వేల వరకు మట్టిని విక్రయిస్తునట్లు. ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..తిరుమలాయపాలెం మండలం లోని. వివిధ గ్రామల శివార ప్రాంతం లో ఉన్న కొండలు, గుట్టలను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. స్థానికులు అడ్డుకుంటే వారితో దురుసుగా ప్రవర్తిస్తూ దాడులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నా యి. కొండలు, గుట్టల నుంచి తవ్విన మట్టినీ తమ కు అనువైన ప్రదేశంలో . అక్కడి నుంచి వెంచర్లకు, తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు..అక్రమ మట్టి తవ్వకాలపైన సంబంధించిన .అధికారులకు సమాచారం ఉన్న తమకు ఫిర్యాదు అందలేదంటూ తమ బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొద్ది నెలలుగా.ఎలాంటి అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరిట.మరియు రహదారుల నిర్మాణం కొరకు . మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అక్రమ మట్టి. తోలకాలు జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాల పై పత్రికల్లో కథనాలు వెలువడుతున్నా ఏ స్థాయిలోనూ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని కొందరు వ్యాపారులు తమను ఎవరూ నియంత్రించలేరన్న ధీమాను ప్రదర్శిస్తున్నారు. మట్టి వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతుండటంతో ఆ వ్యాపారం వైపు ఇటీవల చాలా మంది మక్కువ చూపుతున్నారు..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి అక్రమటి తవ్వకాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కనీస వేతనాలు పెంచాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





ఖమ్మం ఉమ్మడి జిల్లా లో ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్పటల్ నందు విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్ మీటింగ్ జరిగింది ఈ మీటింగ్ లో కనీస వేతనాలు పెంచాలి రాబోయే రెండు మూడు నెలల్లో నూతన టెండర్ ప్రక్రియలో భాగంగా అన్ని ఏజెన్సీ కాంటాక్ట్స్ కు ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ నందు పని చేస్తున్నటువంటి పేషెంట్ కేర్ సెక్రటరీ గార్డ్స్ శానిటేషన్ వర్కర్స్ సూపర్వైజర్స్ తరఫున మనవి ఇప్పుడున్న తరుణంలో చాలీచాలని జీతాలతో ఎంతోమంది కుటుంబాలు దయానియా స్థితంలో ఉంటున్నాయి. బయట పెరిగిన రేట్లకు విద్యాసంస్థల ఫీజులకు కుటుంబ పోషణాలకు అనారోగ్యాల నిమిత్తం ఖర్చులు విపరీతమైన పెరుగుదల వీటన్నిటికీ మేము చేసే ఈ ఉపాధి ద్వారానే మీరు ఇచ్చే వేతనం ద్వారా మా మా కుటుంబాలు పోషణ చేసుకోవాలి కాబట్టి రాబోయే నూతన కాంటాక్ట్ టెండర్ ప్రక్రియలో భాగంగా మా కార్మిక సంఘాలు తరఫున మా కార్మికుల తరఫున పనిచేస్తున్న వారికి 21,000/- నెల వేతనం ప్రభుత్వ హాస్పిటల్స్ నందు అన్ని తానే అయి అందరిని సమన్వయం చేసుకుంటూ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేబిస్తున్నటువంటి ఆల్ సూపర్వైజర్స్ కి 25000/- కనీస నెల వేతనం ఇచ్చేలాగా..... మీ మీ టెండర్లు వేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ విషయమై నేడు భద్రాద్రి కొత్తగూడెం నందు సమావేశమై అందరి మాట నీ నిర్ణయంగా తమరికి తెలియజేసుకుంటున్నాము రేపటి రోజు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు ఆరోగ్యశాఖ కమిషనర్ ఆరోగ్యశాఖ డి యం ఇ లకు కూడా రాష్ట్ర కమిటీ వారి ద్వారా కలిసి వినతి పత్రం సమర్పించబోతున్నాము అని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ సూపర్వైజర్ మాతంగి అనిల్ కుమార్ వంగూరి నరేష్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ సూపర్వైజర్లు నాగరాజు వినయ్ నవీన్ శివారెడ్డి పల్లవి పాల్వంచ గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్వైజర్ దుర్గా పెనుబల్లి గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్వైజర్ మహేంద్ర సత్తుపల్లి గవర్నమెంట్ హాస్పటల్ సూపర్వైజర్ ప్రశాంత్ కల్లూరు గవర్నమెంట్ హాస్పటల్ సూపర్వైజర్ వంశీ నాయక్ తదితరులు పాల్గొని తెలియపరచినారు.

# జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):







డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ శుక్రవారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రోపెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అందజేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 15 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం31 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ జిల్లాకు 17, ఖమ్మం 5పతకాలను సాధించారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో వరంగల్ కమిషనరేట్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి డ్యూటీ మీట్‌ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చుని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చని. జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు. ఈ పోటీలను ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్,ప్రభాకర్‌రావు,బోనాల కిషన్, వరంగల్ ఏ.ఎస్పీ శుభంతో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# గంజాయి, డ్రగ్స్ పై చర్యలు తీసుకోండి కె ఎస్.ప్రదీప్ సి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు

గంజాయి డ్రగ్స్ పట్ల చర్యలు తీసుకోవాలని నల్లకుంట పోలీస్ స్టేషన్ లో సీఐ జగదీశ్వర్ రావు కి లేఖ
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



హైదరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి, డ్రగ్స్ ప్రాంతాల్లో నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ..

నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ తీసుకునే యువత రోజుకి పెరిగిపోతున్నది. దీంతో అర్ధరాత్రి నిర్మానుష్య ప్రదేశాలను ఎంచుకొని వచ్చి పోయే వారిని, మరి ముఖ్యంగా ఆడపిల్లల్ని అటకా యిస్తూ వేధిస్తున్నారు. ప్రధానంగా విద్యానగర్ రైల్వే స్టేషన్, అడిగినట్టు బ్రిడ్జి కింద, అక్కడ ఉన్న కమ్యూనిటీ హాల్ ను అడ్డగా మార్చుకొని డ్రగ్స్ ను సేవిస్తున్నారు. ఆడపిల్లల్ని ఏడిపిస్తున్నారు. విద్యానగర్ మార్క్స్ భవన్ కి కొంత దూరంలో వీధిలైట్లు పగలగొట్టి, చీకటిలో చెట్ల నీడన డ్రగ్స్ బ్యాచి గుమ్మిగూడుతుంది. కావున రాత్రి వేళల్లో పోలీసు యంత్రాంగం గస్తీ కాస్తూ, పెట్రోలియం నిర్వహిస్తూ డ్రగ్స్, గంజాయి సేవిస్తున్న ఆకుతాయిలపై చర్యలు తీసుకోవాలని, ఏరియాలో డ్రగ్స్, గంజాయి రహిత ఏరియాగా మార్చాలని కోరుతున్నాం. అలాగే స్కూల్ నుండి కళాశాల వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో .కె. ఎస్ ప్రదీప్, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు,ఎం.రవికుమార్,పి.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి,బిఎస్ కృష్ణ, కొల్లూర్ భీమేష్, పి వై ఎన్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు, కుంభోజి కిరణ్,నరేష్, రాజు, ఆంజనేయులు, నవీన్, రమేష్, కృష్ణ, జయ ప్రసాద్ పాల్గొన్నారు

# వరంగల్ మహా నగర పాలక సంస్థ (జీ డబ్ల్యూ ఎం సి) మరియు స్మార్ట్ సిటీ పరిధి లోని సాకరాశి కుంట 30 ఫీట్ల నాళాను వెంటనే పునరుద్ధరించండి

-ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ డిమాండ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్ స్థానికులతో మరియు ప్రజా సంఘాల నాయకులతో కలిసి మురికి నీటి ముప్పై ఫీట్ల నాళా ను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ 32, 33, 39 డివిజన్ల పరిధి లోని సాకరాశి కుంట నాళాను కొందరు వ్యక్తులు ఖబ్జా చేయడం వల్ల మరియు కొంత కాలంగా మురికి నీరు మరియు వర్షపు నీటితో నిండి, అందులో చెత్త తట్టుకొని ఉండడం వల్ల, పందులు దొర్లడం వల్ల దుర్గంధం వెదజల్లుతూ ఉన్నదని మరియు దోమలు పెరిగి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధులు స్థానికులకు ప్రభలుతూ ఉన్నాయని ప్రసాద్ అన్నారు. ఇప్పటికయినా నూతన కమీషనర్ గమరియు స్థానిక శాసన సభ్యులు, మంత్రి కూడా ఆ మురికి నీటి ముప్పై ఫీట్ల నాళాను సందర్శించి పునరుద్ధరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కేడల ప్రసాద్ ప్రజా సంఘాల నాయకులు మరియు స్థానికులతో కలిసి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తో పాటు జిల్లా కార్మిక నాయకులు ముక్కెర రామస్వామి, శ్రీరాముల వీరన్న, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం

తహసిల్దార్ పర్వీన్ షేక్.ప్రజా గొంతుక (హత్నూర జులై 04)



మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శుక్రవారం మండలం కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పర్వీన్ షేక్ ఘన నివాళులు అర్పించారు, ముందుగా కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పర్వీన్ షేక్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాల్లో 16 సార్లు బడ్జట్ ను ప్రవేశపెట్టారని అందులో వరుసగా 7 సార్లు ప్రవేశపెట్టారని ఇది దేశంలోనే రికార్డు అని అన్నారు, ఆయన తమిళనాడు రాష్ట్రంలో గవర్నర్ పదవి బాధ్యతలు కూడా చేపట్టారని అన్నారు.ఆరు దశాబ్దాలు ప్రజాసేవ అందించారని, మంచి వ్యక్తిత్వం గల మహోన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలను ఈ సందర్భంగాకొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ దావుద్ హైమద్, మరియు రెవెన్యూ సిబ్బంది. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025

జనహృదయనేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి,
శ్రీ పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి గారికి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు
ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ,

ఇట్లు
సద్దాం హుస్సేన్ ఏం ఏ, బి ఇ డీ, పీజీడీసిఏ



## మద్యం సేవించి వాహనం నడిపినవ్యక్తికి జైలుశిక్ష,జరిమానా

ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జూలై 4

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధించారు వివరాలకు వెళితే 29 జూన్ 2025 రోజున శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ వాహనాలు తనిఖీ నిర్వహించగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన కోలే మధుకర్ మరియు నలుగురు వ్యక్తులుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు వీరిని శుక్రవారం కోర్టు కానిస్టేబుల్ రతీష్ వీరినికోర్టులో హాజరుపరచగా పరకాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన కొప్పుల శంకర్ కొలే మధుకర్ కు ఒక రోజు జైలు శిక్ష రూ.1000 జరిమానా మిగతా నలుగురు వ్యక్తులకు రూ.3100 జరిమానా విధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు ఎవరు కూడా నడపవద్దని పట్టుబడితే...అది ఎవరైనా సరే జైలుకు వెళ్లాల్సిందేనని హెచ్చరించారు.



## వ్యవసాయ ఎరువుల వ్యాపారస్తుల సమావేశం లో పాల్గొన్నజిల్లా వ్యవసాయఅధికారి సక్రియ నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై 4(మల్దకల్)గద్వాల మరియు మల్దకల్ మండ లాలకు సంబంధించిన గద్వాల వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం నందు ఎరువుల వ్యాపారస్తులతో వాన కాలం దృష్టిలో పెట్టుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా డి ఏ పి, యూరియా మరియు ఎంఒపి, కాంప్లెక్స్ ఎరువులను కావలసినంత అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా రైతులకు డిఏపి తో పాటు నానో డి ఏ పి మరియు నానో యూరియా వాటి యొక్క ఫలితాల గురించి రైతులకు తెలియజేస్తూ ఎం ఆర్ పి రేట్ల పై అధిక ధరలకు విక్రయించి నట్లు అయితే వ్యవసాయ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకొనబడును మరియు ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించవలయునని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. విక్రయించిన తదుపరి రైతులకు రసీదును తప్పకుండా ఇవ్వవలె అనే దానిపై సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. గద్వాల జిల్లాలో ప్రస్తుతం 1555 .83 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు ఉన్నాయని ఇవి వర్షాకాలం పంటలకు సరిపోతుందని ఇట్టి నిలువలపై రైతులు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరము లేదని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో మరియు కోపరేటివ్ సొసైటీలలో తగినంత ఎరువుల నిల్వలు పెట్టుకునే దానిపై ఆదేశాలు జారీ చేయడం జరిగింది . సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియనాయక్ , వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ సంగీత లక్ష్మి, మల్దకల్ వ్యవసాయ అధికారి రాజశేఖర్ , గద్వాల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్ , మల్దకల్ మరియు గద్వాల మండలం సంబంధించిన ఎరువుల వ్యాపారస్తులు పాల్గొనడం జరిగింది.

## నేడు శ్రీ పలుగు పోచమ్మ తల్లి దేవస్థానము వద్ద వేలంపాట.




ప్రజా గొంతుక (హత్నూర జులై 04)సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని షేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో గల శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవస్థానము వద్ద నేడు బహిరంగంగా వేలం పాట ఉన్నట్లు శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి దేవానందం,ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ వేలం పాట మధ్యాహ్నం 12 గంటల కు దేవస్థానం ప్రాంగణంలో బహిరంగంగా వేలం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ వేలం పాటలో కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్మకాలు , అమ్మవారికి సమర్పించిన చీరలు సేకరణకు, కొబ్బరి మొక్కలు, ఒడి బియ్యం, కుడుకలు, ఖర్జూరాలు, వక్కలు, లడ్డు ప్రసాదము, పులిహోార విక్రయించుటకు, ముక్కు బడి మేకల హక్కు పొందడానికి వేలంపాట ఉంటుందని అన్నారు, వేలం పాటలో పాల్గొనేవారు ముందు దేవస్థానం కార్యాలయానికి వచ్చి సమాచారం ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని అన్నారు, వేలం దక్కించుకున్న వారికి కాలపరిమితి ఒక్క సంవత్సరం వరకు హక్కును కలిగి ఉంటారని అన్నారు,



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేకరికిఅండగాప్రెస్క్లబ్బృందం

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక

మండలం లో పత్రికా విలేకరి గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు. ద్విచక్ర వాహనం పై కింద పడి తీవ్ర గాయాలతో విశ్రాంతి తీసుకుంటున్న మండలం లోని బిరోలు గ్రామానికి చెందిన పత్రిక విలేఖరి దామల్ల భాస్కర్ నీ మండల ప్రెస్ క్లబ్ బృందం.శుక్రవారం కలిశారు. ఈ సందర్భం గా ఆయనకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పసులాది సత్యనారాయణ, కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పోలే పొంగు నాగరాజు ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ కూరపాటి విజయ్ గాదరి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యంగల అప్పయ్య మృతి



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన యంగల అప్పయ్య తండ్రి రాఘవులు (50) కలకోట గ్రామంలో మోతాదుగా ఇ ఆర్ ఏ గా విధులు నిర్వహించేవాడు. తెలంగాణ ప్రభుత్వం వీరిని రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి తప్పించి వీరికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో లస్కర్లుగా నియమించారు. రోజులాగే తన విధి నిర్వహణలో భాగంగా బోనకల్ తన బైక్ పై వెళ్తుండగా రావినూతల గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి సుబాబుల లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు గమనించి 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. అప్పయ్య కు భార్య మరియమ్మ ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.



## బోనకల్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక..

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7 31 వ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా స్థానిక బోనకల్ గ్రామంలో యం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ అధ్యక్షతన జరిగిన నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ నిర్మాణ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు మంద అశోక్ మాదిగ పాల్గొని నూతన గ్రామ కమిటీ ఎన్నిక జరపడం జరిగింది. ఈ ఎన్నికలో బోనకల్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మంద వినోద్ మాదిగ ఎన్నికయ్యారు. కమిటీ ఎన్నిక అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్31 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ ఎన్నిక సభ్యులు అంతోటి ముత్తి స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు మంద నవీన్ మాదిగ వేణు మాదిగఅన్నపాక ప్రసాద్ మాదిగ అంతోటి లక్ష్మీ గోపీనాథ్ మాదిగనారపోగు విజయ్ మాదిగ



రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా

## వారాహి అమ్మ వారికి లక్ష కుంకుమార్చన

ప్రజా గొంతుక న్యూస్, (జులై 04)సూర్యాపేట విద్యానగర్ లోని శ్రీ రామలింగేశ్వర సహిత అయ్యప్ప త్రిశక్తి హనుమాన్ దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9 వరోజు శుక్రవారం సాయంత్రం వారాహి అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . ఈకార్యక్రమంలో అర్చకులు సతీష్ శర్మ మాట్లాడుతూ వారాహి అమ్మ వారి పూజలు చేసిన వారికి సర్వం శుభాలు కలుగుతాయని అష్టైశ్వర్యాలు లభిస్తాయని అన్నారు. అనంతరం అమ్మవారి భజనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అనంతుల దుర్గాప్రసాద్,, శ్రీనివాసు, సూర్యనారాయణ, గణేష్, అనంతుల హంసవేణి, భక్త బృందం పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

సరైన పత్రాలు లేని 31 వాహనాలు సీజ్

10 కేజీల గుట్కా, 85 గంజాయి చాక్లెట్లు స్వాధీనం



కొత్తూరు, జూలై 4 (మన సాక్షి గొంతుక):శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేష్ తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీలో సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో అడిషనల్ డీసీపీ పూర్ణచంద్రరావు, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. శంషాబాద్ డీసీపీ రాజేష్ స్వయంగా హాజరై తనిఖీలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డీసీపీ రాజేష్ మాట్లాడుతూ, “కొత్తూరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల ప్రజలు అధికంగా నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో గుట్కా తయారీ, గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు.కార్డన్ సెర్చ్‌లో భాగంగా సరైన పత్రాలు లేని 31 వాహనాలను సీజ్ చేశారు. అలాగే 10 కేజీల గుట్కా, 85 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో 10 మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 100 మంది హెడ్ కానిస్టేబుల్స్, ఏఎస్ఐలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.డీసీపీ రాజేష్, సీఐ నరసింహారావు వెంట కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వామ్యులవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోనిగోపాల్ నగర్ గ్రామంలో బేడ బుడగ జంగాల మండల అధ్యక్షులు సిరిపాటి రామదాసు ఆధ్వర్యంలో బేడ బుడిగె సంఘం కమిటీ ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ దిమ్మె శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జనగామ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ పాల్గొని నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన చేసి అనంతరం మాట్లాడుతూ.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.గ్రామ కమిటీ నిర్మాణం,జులై 07న జరిగే ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం గురించి గ్రామ మాదిగ యువకులతో చర్చించడం జరిగిందిఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాంధించి మాదిగ మరియు మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందించిన జాతి పీత మందకృష్ణ మాదిగ ఈ సమాజంలో అనేక సమస్యలపై పోరాడి విజయాలను సాందించిన ఘనత దండోరా ఉద్యమానికి ఉన్నది.ఈ కార్యక్రమాన్ని బేడ బుడగ జంగాల సంఘం బచ్చన్నపేట మండల అధ్యక్షులు సిరుపాటి రామదాసు సమావేశాన్ని ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి సందెన రవిందర్,మాదిగ బేడ బుడిగె జంగం స్టేట్ యూత్ అధ్యక్షులు చింత కరుణాకర్, బేడ బుడిగే జంగం జిల్లా ఉపాధ్యక్షులు చింత వెంకటయ్య, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి మాదిగ,అలువాల నర్సింగ్ రావు మాదిగ, అల్వాల రాజు మాదిగ, అలువాల విజయ్ మాదిగ,బేడ బుడిగె జంగం మండల యూత్ అధ్యక్షులు పస్తం నవీన్, బేడ బుడిగె జంగం మండల నాయకులు చింత చంటి, సిరుపాటి సాయి కల్లెం దాస్, చింటూ, సిరుపాటి రమేష్, వానరాశి రమేష్, రోహిత్, పస్తం సోమయ్య,అనిల్,గణేష్, వానరాశి యాకయ్య జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పల్లా కి నాయకుల పరామర్శ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గపు పేదల పెన్నిధి పేదల పెన్నిధి, ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మండల లోని కేశిరెడ్డిపల్లి బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని కోరుకున్నారు.ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో హరి ప్రసాద్, ఇమ్మడి జితేందర్ రెడ్డి,యాదండ్ల భాస్కర్,ఇమ్మడి యాకం రెడ్డి,బందెల చంద్రమౌళి,బాపిరాజు,వినోద్, కంతి భాస్కర్,ప్రశాంత్, ఆగం రెడ్డి, పూర్మ రమేష్, ఆరే రవి ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, బందెల రాజు, చల్ల అనిల్, బైరగోని సంతోష్ కుమార్, గాలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తహాసీల్దార్ ను సన్మానించిన జర్నలిస్టులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల నూతన తహాసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రామానుజాచారి ని, డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శంకర్ ని, బచ్చన్నపేట మండల టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ అధ్యక్షుడు, రిజిస్ట్రేషన్(272/2023) ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాల్గొని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో ఏం జరిగినా ముందుగా సమాచారం తెలిసేది జర్నలిస్టులకు అని ఎలాంటి సమాచారం తెలిసిన మా దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా టి డబ్ల్యూ జేఎఫ్ ఉపాధ్యక్షుడు చింతల మధు కృష్ణ, ప్రధాన కార్యదర్శి చింతల రాజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్, మండల ఉప అధ్యక్షుడు కోడూరి కార్తీక్, కోశాధికారి మినుకురి లక్ష్మణ్ రెడ్డి, సహాయకార్యదర్శి అల్వాల రాజు, ఎండి సలీం పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలోదొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్ 04 07 2025మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శు క్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమి కోసం భుక్తి కోసం పోరాడిన నాయకుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల సిపిఎం నాయకులు గౌరీ, లచ్చయ్య, సాయిలు, మరియు సిపిఎం నాయకులు పాల్గొన్నారు


